# DIVINE DELIGHT

# దివ్యానందము

(EXCERPTS FROM "SESSIONS WITH ASHRAM RESIDENTS"
BY SWAMI KRISHNANANDAJI)



COMPILATION & TRANSLATION:

U. NARAYANA RAO
THE D.L.S. BR., RAZOLE - 533 242.

2022



**This booklet is a loving and worshipful offering to Pujyapada Sri Swami Krishnanandaji Maharaj during his Birth Centenary Celebrations (2021-2022)**

ॐ

# DIVINE DELIGHT

# దివ్యానందము

*(Excerpts from "Sessions with Ashram Residents" by Swami Krishnanandaji)*



Compilation & Translation :

**U. NARAYANA RAO**

The D.L.S. Br., Razole - 533 242.

2022

ॐ

# DIVINE DELIGHT

# దివ్యానందము

(contains excerpts from "SESSIONS WITH ASHRAM RESIDENTS"
By H.H. Sri Swami Krishnanandaji Maharaj.

Compiled & Translated by:

U. NARAYANA RAO,
RAZOLE-533242 (A.P.)

Published by:

MADHAVA DIVYA DHAM,
Bangalore (S) - 562 130

Printed by:

Sri Chakra Off-Set Printers,
TATIPAKA-533 349.
Mob: 9866 952 350

For free distribution only.

First edition: April, 2022

ॐ

This booklet has been printed in memory of (Late) Smt. Nallamsetty Dhana Lakshmi, by the financial assistence of

**Sri Nallamsetty**

**Adinarayana Murthy garu** (U.S.A)

and his family members. We pray Sadguru Swami Sivanandaji Maharaj to bestow upon all the members of this family His choicest blessings with good health, wealth and prosperity.

**- Publisher**



Om

# FOREWORD

***Bhavya Atman,***

*This booklet proves that Sri U. Narayana Rao is not merely U. Narayana Rao, but 'The Universal Narayana Rao', as the Divine Light entered in his heart by the Grace of Pujyapada Sri Swami Krishnanandaji Maharaj. How is it? Because readers of this booklet find the Telugu translations are like that as if H.H. Sri Swami Krishnanandaji Maharaj himself wrote. At the end nine stories are very very interesting for children, as well as for the elders. My gratitude to Sri U. Narayana Rao for ever and ever.*

Swami Hamsananda

Swami Hamsananda
Sivanandashram,
Rishikesh-249 192

Sreerama Navami,
10.4.2022



ॐ

# Preface

**Immortal Atman,**

Om Namo Narayanaya.

The booklet by name, " *Divine Delight*" which is in your holy hands now, is a compilation of excerpts from the book, "*Sessions with Ashram Residents*" of Swami Krishnanandaji Maharaj of The Divine Life Society, Rishikesh. Revered Swamiji was acclaimed as 'The Son of the East and the Sun of the West', as he was well-versed in the Eastern and Western philosophies. He was praised as 'Modern Sankaracharya', by no other than his own Gurudev, Sadguru Swami Sivanandaji Maharaj, the founder of the Divine Life Society in Rishikesh. The author produced a good number of Spiritual books on Vedanta and Philosophy. In Dwapara Yuga, Sri Krishna Bhagavan, handed over the Bhagavad Gita with 701 Slokas to uplift the man-

kind of those days, whereas in this Kali Yuga, Revered Swamiji with great compassion on modern mankind, handed over knowledge of Vedas, Upanishads and other ancient scripts in his own style of writing, which gives vivid explanation, sometimes scientifically, suitable and palatable to modern man.

The present compilation consists 111 excerpts and 9 stories from the original book along with its Telugu translation. While the original book serves as a good meal for a spiritual aspirant, the excerpts as an after-meal recipe. So, to get full satisfaction, aspirants are requested to read the original one only. I hope this booklet will give some divine delight to the readers. This booklet was printed on the occasion of the Birth Centinary of Pujyapada Swami Krishnanandaji, and going to be offered at his lotus feet as a worshipful and loving offering.

This compiler and translator is little more than a cipher if no guidance is received from Pujyasri Swami Hamsanandaji, a senior monk of Sivanandashram, Rishikesh, and hence, all the

credit for my compilations goes to Revered Swami Hamsanandaji only. He, at his elderly age of around 85 years, takes all pains to correct any mistakes in my compilation and translation work with great compasion towards me since so many years. So, I am highly grateful to him and my humble *pranams* to him for this act of his kindness. The booklet was printed with the financial assistance from devotees with noble heart; my humble thanks to one and all of them. I am also thankful to Sri Chakra Off-set Printers, Tatipaka, for bringing out this booklet in a beautiful manner and for arranging it in time. Last but not the least, I thank *Madhava Divya Dham, Bangalore* for publishing this book; and also thanks to my better-half Smt. U. Saraswathi for assisting me in preparing this book.

Harih Om.

Om Shantih Shantih Shantih.

In the Service of Gurudev,

U. Narayana Rao

10-4-2022
Srirama navami

**(U. NARAYANA RAO)**

# ॐ
# దివ్యానందము
## అనువాదకుని వినతి

**దివ్యాత్మ స్వరూపులారా!**

ఓం నమో నారాయణాయ

దైవసాక్షాత్కరమును బడసిన ఏ యోగిపుంగవుని సాహిత్యాన్ని చదివినా దివ్యానందము కలుగుతుంది. ఆ ఆనందాన్ని పదుగురితో పంచుకొంటే అది రెట్టింపవుతుంది. ఆ అభిలాషతోనే ఋషీకేశ్ నందలి దివ్యజీవన సంఘానికి చెందిన స్వామి కృష్ణానంద మహారాజ్‌వారి **"Sessions with Ashram Residents"** అను ఆంగ్ల గ్రంథాన్ని పఠించినపుడు అందలి కొన్ని ఆంగ్ల అంశాలను తెలుగులో అందించాలని ఈ అనువాదకునికి కలిగిన సంకల్ప ప్రయత్నము ద్వారా వెలువడినదే **"దివ్యానందము"** (***DIVINE DELIGHT***) అనే ఈ చిరు గ్రంథము. మూల ఆంగ్ల గ్రంథమిచ్చినంత సంతృప్తిని ఈ చిరుపుస్తకము ఇవ్వజాలక

పోవచ్చు; కాని, కొంత దివ్యానందాన్ని పాఠకులకు అందించడంలో విఫలము కాదని నా ఆశ. నిజానికి స్వామివారి ఆంగ్లసాహిత్యాన్ని భావార్థాలకు లోటురాకుండా అనువదించడం కత్తిమీద సాము లాంటిది, ఎందుచేతనంటే ఆయన వేదాంత సాహిత్య పటిమ, భావగాంభీర్యత అటువంటివి. కాబట్టి అనువాద లోపాలను పాఠకులు సహృదయతతో మన్నింతురని వినతి. ప్రతి ఆంగ్ల అంశానికి చివర బ్రాకెట్స్‌లో - *అధ్యాయము సంఖ్య/మూల గంథములోని పేజీసంఖ్య* - ఇవ్వబడినది. గ్రంథములోని ఆయా అధ్యాయాలలోని అంశాలను సేకరించుటచే ఏ అంశానికాఅంశవే ఒక్కొక్క క్రొంగొత్త విషయాన్ని అందించును.

ఇటువంటి అనేక గ్రంథాలను సంకలనము గావించుట యందు ప్రోత్సాహాన్ని, సలహాలను ఇచ్చి సహకరించుచుండిన పూజ్యశ్రీ స్వామి హంసానందజీ వారికి అనేకానేక ధన్యవాదములు; ఆయన సహకారాన్ని మినహాయిస్తే ఈ అనువాదకుడొక పూర్ణానుస్వారమే!

ప్రస్తుత గ్రంథమునందలి అక్షరదోషాలను సవరించి, గ్రంథానికి '**ముందుమాట**' ను ప్రసాదించి దీవించిన స్వామి హంసానందవారికి ప్రత్యేక కృతజ్ఞతాభి వందనములు; ఈ చిరు గ్రంథము పూజ్యపాద శ్రీస్వామి కృష్ణానంద మహారాజ్ వారి జన్మశతాబ్ది సందర్భముగా ముద్రించి, శ్రీవారి పాదపద్మాలచెంత ఒక పూజాపుష్పముగా సమర్పించబడును.

గ్రంథ ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించిన భక్తులందఱిపై దైవానుగ్రహము, గురుదేవుల కృప సదా ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఈ చిరు గ్రంథాన్ని అందంగా ముద్రించి సకాలములో అందించిన శ్రీచక్రా ప్రింటర్స్, తాటిపాక వారికి అభినందనలు. ముఖ్యముగా ఈ గ్రంథమును ప్రచురించిన '*మాధవ దివ్యధామ్, బెంగుళూరు*' వారికి కృతజ్ఞతాభివందనములు; మరియు ఈ గ్రంథాన్ని సిద్ధపరచుటలో సహకరించిన నా సతీమణి శ్రీమతి యు. సరస్వతికి ధన్యవాదములు.

హరిః ఓం.

ఓం శాంతిః శాంతిః శాంతిః

**--అనువాదకుడు**

# DIVINE DELIGHT
# దివ్యానందము

(Excerpts from "Sessions with Ashram Residents" by Swami Krishnanandaji)

1. Happiness, satisfaction and delight of any kind is an expression of God Himself. Unless the organisation of the perceptual process is able to reflect the organic existence of God Himself, we will not see beauty in anything in this world, and nothing can satisfy us. (1/12p)

1. సంతోషము, సంతృప్తి, ఉత్సాహము ఏ రకమైనవైనప్పటికీ అవి స్వయంగా దేవుని వ్యక్తీకరణయే అగును. దృశ్యవిధాన వ్యవస్థ దేవుని ఉనికిని ప్రతిబింబించలేకపోతే ఈ ప్రపంచంలో ఏ వస్తువునందు మనము అందాన్ని చూడలేము, మఱియు మనల నేదియు సంతృప్తి పరచజాలదు.

2. Life is not suffering. It is a joy, an abundance of God's beauty and glory manifest in the form of even a little green leaf in the tree that is smiling before us. From joy the world came, by the joy of creation the world exists, and into joy it shall return. This is a message of divine delight, and this is the message of divine life. (1/16p)

2. జీవితము బాధ కాదు. అది ఆనందదాయకము. చిరునవ్వుతో చెట్టుమీదనున్న ఆకుపచ్చని చిగురుటాకు రూపమునందు సైతం దేవుని అందము, వైభవము ప్రస్ఫుటించును. ఆనందమునుండి ప్రపంచము ఏర్పడినది, సృష్టి యొక్క ఆనందము వలన ప్రపంచము ఉనికిని కలిగియున్నది, మరియు ఆనందములోనికే అది తిరోగమించుచున్నది. ఇది దివ్యానంద సందేశము, మరియు ఇది దివ్యజీవన సందేశము.

3. We must remember that we cannot even go for a walk on the road unless there is a thing called gravitation. We cannot lift our legs; we cannot move. The earth stabilises our motion in such a manner that we seem to be freely moving on its surface as if we are the masters of everything, not knowing that every inch of our movement is controlled by forces that are transcendental. This is physical gravitation. (2/18p)

3. గురుత్వాకర్షణ అనేది లేకపోతే మనం కనీసం వాహ్యాళికి సైతం రోడ్డుమీదకు వెళ్ళజాలము. మనము మన కాళ్ళను పైకి ఎత్తలేము; కదల్పజాలము. భావాతీతమైన బలాలు మన ప్రతి అంగుళం కదలికను నియంత్రించుచున్నవని తెలియక ప్రతిదానిమీద మనకు అధికారమున్నట్లుగా భావించి, స్వేచ్ఛగా కదులుచుండగా భూమి మన కదలికను స్థిరీకరించుచున్నది. ఇదియే! భౌతిక గురుత్వాకర్షణ.

4. A mother monkey clings to her baby monkey with so much love, because it is 'me'. The biological exudation in the form of the offspring oftentimes manifests itself in such an irrational manner that the mother will cling to even a dead child. Nature compels everyone to see to it that its work continues in the form of the propagation of the species. Every kind of human attachment or attachment of any living being to any other living being may be regarded as biological gravitation. (2/19p)

4. తల్లికోతి తన కోతిపిల్లను అతి ప్రేమతో అంటిపెట్టుకొని ఉండుటకు కారణము అది 'తానే' అనే భావమును కలిగియుండుట చేతనే. జీవప్రక్రియ ద్వారా పుట్టిన తన కోతిపిల్లను కోతి నిర్హేతుకమైన రీతిలో అ పిల్ల చనిపోయినను అట్టిపెట్టుకొని ఉండును. ప్రకృతి ప్రతివారిని తన జాతి కొనసాగేవిధంగా పనిచేయునట్లు ప్రేరేపించును. మానవుల మధ్యనున్న అనురాగము, లేదా ఒక ప్రాణికి మరొక ప్రాణికి మధ్యనున్న అనురాగములను జీవసంబంధ గురుత్వాకర్షణగా పరిగణించదగును.

5. There is a subjective side, an objective side and a transcendental side. It is not that there is only the subject looking at the object, and only the object isolated from the subject. Such a thing is not possible because the object cannot enter into the subject, merely because of the fact that it is an object. If an object is something which is totally disconnected from the subject, we could not even know that it is existing.(2/19p)

5. కర్తృత్వ పార్శ్వము, భోక్తృత్వ పార్శ్వము, భావాతీత పార్శ్వము అని కలవు. ద్రష్ట దృశ్యమును చూచుట, దృశ్యము ద్రష్టనుండి వేరుపడి ఒంటరిగా ఉండుట మాత్రమే కాదు; ద్రష్ట దృశ్యవస్తువులోనికి చొరబడుట అసాధ్యమగుట వలన దృశ్యవస్తువునకా గతి పట్టినది. దృశ్యవస్తువును గనుక మనం పూర్తిగా ద్రష్టనుండి మఱుగుపరిస్తే మనకు దృశ్యవస్తువుకు ఉనికి ఉన్నట్లే తెలియదు.

6. We cannot do something which is contrary to what we feel inside us, because then it is not karma yoga. Our heart should permit the action that we are going to do. Karma yoga is not compulsory action. It is voluntary service that is done, not only for the welfare of other people but also for the welfare of one's own self . All our activity is not only for the welfare of other people, but is also for one's own liberation. (2/23p)

6. మనం మనలో భావించేదానికి విరుద్ధంగా దేనినీ చేయజాలము, ఎందుచేతననగా అది అప్పుడు కర్మయోగ మనబడదు. మనం చేయబోయే పనిని మన హృదయం అంగీకరించాలి. కర్మయోగమంటే ఒత్తిడితో చేయు కార్యము కాదు. ఇతరుల సంక్షేమాన్ని ఆకాంక్షించి, లేదా తన సంక్షేమం కొరకు స్వయంకృతంగా చేయు సేవ. మన కార్యాలన్ని ఇతరుల సంక్షేమాన్ని ఆకాంక్షించునట్టివే కాక తన విముక్తికి సైతం తోడ్పడేవే!

7. We can be happy only through our thoughts, not by eating, not by money and property, land, bank balance. They cannot make us happy. We can be happy only by the way in which we are thinking. We can think heaven if we want, and we can also think hell if we want. It is in our hands. "There is neither heaven nor hell, but thinking makes it so." (2/27p)

7. మన ఆలోచనల ద్వారానే మనం సంతోషంగా ఉండ గలుగుదుము; అంతేకాని, మన తిండిని బట్టిగాని, మనకున్నట్టి డబ్బును బట్టిగాని, ఆస్తిపాస్తులబట్టిగాని, భూమి లేదా బ్యాంకు నిల్వను బట్టిగాని కాదు. అవి మనకు సంతోషాన్నివ్వజాలవు. మనం ఆలోచించే విధానాన్ని బట్టి మాత్రమే మనం సంతోషంగా ఉండ గలుగుదుము. మనం కోరుకొంటే స్వర్గాన్ని గాని, నరకాన్ని గాని మనం పొందవచ్చు. అది మన చేతులలోనే ఉన్నది. "మన ఆలోచనలబట్టి తప్ప స్వర్గం, నరకం అనేవి లేవు."

8. All saints and sages form a fraternity of themselves. They belong to a world of their own, a world of sparks of divinity. It is said that Masters are ranging over the whole space and can immediately manifest themselves at any time, at any place, if the call is there. But if you do not call them, they will not come. The soul within has to call them. You should not call them with words. When the deepest cry of your heart is summoning something, it has to manifest itself. (2/29p)

8. సాధుసత్పురుషులందఱున్నూ ఒక భ్రాతృత్వభావన యందుందురు. వారు దివ్యత్వపు చిరుకాంతుల ప్రపంచములో, అంటే, తమదైన ప్రపంచమునకు చెందియుందురు. గురువులు యావదాకాశమునందు విస్తరిల్లి, పిలుపు ననుసరించి ఏ కాలమునందైనను, ఏ ప్రదేశమునందైనను తత్క్షణమే ప్రత్యక్షమగుదురు. మాటలతో కాక అంతరాత్మతో వారిని పిలువవలసి యున్నది. హృదయాంతరాళం నుండి దేనినైనా పిలిస్తే అది తప్పక దృగ్గోచరమగును.

9. He who takes will suffer; he who gives will enjoy. This is not known to people. Everybody thinks if you give, you are losing something. “Give, and it shall be given back to you,” said Jesus Christ. If you give, you give with two hands, but if God gives, He gives with millions of hands. We cannot give more than what two hands can contain, but if God gives, millions of hands start operating everywhere. (2/30p)

9. గ్రహీత బాధలననుభవించగా, దాత సంతోషాంత రంగుడగును. ఇది జనులకు తెలియదు. దానం చేస్తే తరిగిపోతుందని ప్రతివారు తలంతురు. “ఇమ్ము, అది నీకు తిరిగి ఇవ్వబడును” అని జీసస్ క్రీస్తు అంటారు. నీవు ఇవ్వదలిస్తే, రెండు చేతులతో ఇవ్వగలవు; కాని దేవుడు నీకు తన వేలకొలది హస్తాలతో అందించును. రెండు చేతులు పట్టేటంతదానినే మనం ఇవ్వగలము, కాని దేవుడు వేలాదివేల చేతులతో ప్రతిచోటున ఇవ్వడం మొదలుపెట్ట గలడు.

10. It is not necessary to have brick and mortar, steel and cement in order to build a Divine Life Society branch. Your concentration of feeling, the integration of your purpose, the stability of your will, and the totality of your outlook—these constitute the foundation of The Divine Life Society and every one of its branches. The Divine Life Society, we may say, is also a mini-universe manifested by Gurudev's *tapasya*. Where there is no *tapasya*, there is no success. You have to know this secret of success everywhere. (3/33p)

10. దివ్యజీవన సంఘ శాఖను ఏర్పరచాలంటే ఇటుక, ఇసుక, ఇనుము, సిమ్మెంటు అవసరము లేదు. నీ ఏకాగ్ర భావన, నీ లక్ష్య సమగ్రత, నీ స్థిరదీక్ష మరియు నీ సమగ్ర దృక్పథం --దివ్యజీవన సంఘము మఱియు దాని ప్రతి ఒక్క శాఖ పునాది అవుతుంది. దివ్యజీవన సంఘము గురుదేవుల తపస్సు వలన ఏర్పడిన చిన్న విశ్వ విద్యాలయమని చెప్పవచ్చును. తపస్సు లేకపోతే విజయములేదు. ఈ విజయరహస్యాన్ని ప్రతిచోటున నీవు గుర్తుపెట్టుకొనాలి.

11. All these heads that you see here, they are the heads of the almighty Virat Purusha. Do not think the Virat Purusha is sitting in the skies and you are different from Him. Your own eyes are His eyes. He is seeing through your eyes, He is thinking through your brain, He is walking through your legs, He is writing through your fingers. Can you accept this fact? This is the meaning of Bhagavan Sri Krishna telling Arjuna (B.G. 11.33): "I have done everything. You do work as an instrument."(3/36p)

11. ఇచ్చట మీరు చూస్తున్న శిరస్సులన్నీ సర్వశక్తిమయుడైన విరాట్ పురుషునివే! విరాట్ పురుషుడంటే ఆకాశంలో కూర్చొని ఉంటాడని, ఆయన కంటె నీవు అన్యుడవని భావించుచున్నావా? నీయొక్క నయనాలే ఆయన నయనాలు. ఆయన నీ నయనాలతోనే చూచుచున్నాడు, ఆయన నీ మెదడుతోనే ఆలోచించుచున్నాడు, నీ చేతివ్రేళ్ళతోనే ఆయన వ్రాయుచున్నాడు. ఇదియే శ్రీకృష్ణభగవానుడు అర్జునునకు తెలిపిన(భ.గీ. 11.33) శ్లోకార్థము, "ప్రతిదానిని నేను చేసియుంటిని. ఒక పనిముట్టుగా నీవు పనిచేయుము."

12. Plato was fond of monarchy as the best form of administration. His monarch was a spiritual genius and a perfected administrator. "Until and unless philosophers become kings and kings become philosophers, this world is not going to see the light of peace." This is an immortal saying of Plato in his wonderful work *the Republic*. Plato wants kings to rule this world by keeping their minds in the high heavens. Plato had a poor opinion of democracy. He said it is mobocracy, rather than democracy. (4/45p)

12. ప్లాటోకు రాచరికమనేదే చాల మంచి పరిపాలనా విధానము. అతని రాజు ఒక ఆధ్యాత్మిక మహామనిషి, మఱియు పరిపూర్ణ పరిపాలకుడు. 'తత్త్వవేత్తలు రాజులుగాను, రాజులు తత్తవేత్తలుగాను అయ్యేంతవరకు ఈ ప్రపంచము శాంతికిరణాలను గాంచజాలదు.' ప్లాటో వారి 'ది రిపబ్లిక్' అనెడి గ్రంథములో ఇది అమరమైన సామెత. రాజులు తమ మనస్సులను ఉన్నత లోకాలలో (స్వర్గంలో) ఉంచి పరిపాలించాలని ఆయన కోరుకొనెడివాడు. ప్లాటోకు ప్రజాస్వామ్యమంటే చాల చిన్నచూపు ఉండెను. ప్రజాస్వామ్యాన్ని (democracy) ఆయన గుంపుస్వామ్యము (mobocracy) అనేవాడు.

13. The life spiritual is considered as a perfect life. A spiritual seeker cannot reject God; he cannot reject the world. "We cannot be spiritual unless we renounce the world" is something that we hear in scriptures, and from the mouths of saints and sages. Is it necessary to renounce something in order that we may be spiritually oriented? The concept of renunciation arises on account of there being something in the world that is called unspiritual.(4/48p)

13. ఆధ్యాత్మిక జీవితము ఒక పరిపూర్ణ జీవితముగా గ్రహించబడినది. ఒక అధ్యాత్మిక అన్వేషకుడు దేవుని త్రోసిపుచ్చలేడు; అతడు ప్రపంచమున్నూ త్రోసిపుచ్చలేడు. "ఆధ్యాత్మికగ్రంథాలలోను, సాధుసత్పురుషుల ముఖతః – మనము వినునదేమంటే "మనం ప్రపంచాన్ని త్యజించకుండా మనం ఆధ్యాత్మికంగా ఉండజాలమ"ని. మనం ఆధ్యాత్మికాభిముఖులమై ఉండాలంటే దేనినైనా మనం త్యజించవలసిన అవసరమున్నదా? త్యాగమనే పరికల్పన ప్రపంచములో అనాధ్యాత్మకమనునది ఉండిన కారణంగా తలఎత్తినదని చెప్పవచ్చు.

14. The world process is considered as a wheel. It does not remain in one condition at any time. If something is in one condition now, it will be another thing altogether the next moment. And every experience has to be passed through. Nothing should be renounced or abolished from our mind. We are to be friends of people, friends of creation, friends of even the opposite thing because there is no such thing as the opposite in spirituality. The contending not-Self has to become the Self. The spiritual seeker is an emblem of perfection. (4/58p)

14. ప్రపంచం నడక ఇరుసునాధారముగాగొని తిరిగే ఒక చక్రముగా భావించబడినది. ఏ సమయాన్నైనా అది ఒకే పరిస్థితియందుండదు. ఏదైన ఇప్పుడు ఒకానొక పనిస్థితియందుంటే తరువాత క్షణమునందు వేరే పరిస్థితియందుండును. మరియు, ప్రతి అనుభవం గుండా మనం ప్రయాణించవలసియున్నది. మన మనస్సులనుండి దేనిని త్యజించడంగాని, లేదా తునుమాడడంగాని చేయరాదు. మనము జనులందరికిని మిత్రులుగా ఉండాలి; సృష్టికిని మిత్రులుగా ఉండాలి; ఎందుచేతననగా ఆధ్యాత్మికతయందు వ్యతిరిక్తమనేది ఏదియు ఉండదు. పోటీ పడుతున్న అనాత్మ ఆత్మగా మారవలసి యున్నది. ఆధ్యాత్మికాన్వేషకుడనేవాడు పరిపూర్ణతకు ఒక గుర్తు.

15. Quantum theory declares that if anything happens anywhere, it happens everywhere. One example is, if there is a prick by a thorn in a person's toe, the pain of this prick will not be felt merely by the toe or the leg. The whole body will know it, and it does not take time for the whole organism to know that there is pain. Though there is a distance of some five to six feet from the toe to the head, that distance is completely abolished by the organic oneness of the entire system. (5/60p)

15. ఎక్కడైన ఏమైన జరిగితే అది ప్రతిచోటున జరుగునని క్వాటమ్ సిద్ధాంతము ప్రకటించుచున్నది. ఉదాహరణకు, ఒక వ్యక్తి పాదంలో ఒక ముల్లు గ్రుచ్చుకొంటే దాని బాధ పాదానికో, లేక కాలికో మాత్రమే తాకడం కాదు; అది దేహం మొత్తానికి తాకును. బాధను తెలిసికొనటానికి సమయాన్ని తీసుకొనదు. పాదానికి, తలకు సుమారు ఐదారడుగులు దూరం ఉండగా ఆ దూరం మొత్తం దేహవ్యవస్థ యొక్క ఏకత్వముచే పూర్తిగా తొలగించబడును.

16. The universe is like the human body. That is why we call the whole universe as the body of the Supreme Creator. There is only One Person in the whole universe. He is called Mahapurusha: *sahasra sirsa purushah* (P.S. 1). Million-headed is that Omnipresent Being, whose form is described in the Eleventh Chapter of the Bhagavadgita. That Being alone is, and anything that happens anywhere happens everywhere in the cosmos. (5/60p)

16. విశ్వం మానవదేహం వంటిది. అందుచేతనే యావద్విశ్వాన్ని సర్వోన్నత సృష్టికర్తయొక్క దేహమని పిలుచుదుము. మొత్తం విశ్వంలో **ఒకానొక పురుషుడు** మాత్రమే ఉన్నాడు. ఆయనను 'మహాపురుషుడు' **సహస్ర శీర్షాపురుషః** (పురుష సూక్తము 1) అని అంటాము. ఆ సర్వాంతర్యామి వేనవేల శిరస్సులను కలిగియుంటాడని భగవద్గీత పదునొకండవ అధ్యాయమునందు వర్ణింప బడినది. అతడు ఒక్కడు మాత్రమే ఉన్నాడు; మరియు, ఎక్కడైనా ఏదైనా సంభవిస్తే అది విశ్వంలో సర్వేసర్వత్రా జరుగును.

17. The whole universe is an integral operation, and there is no distance between one part of the world and another part of it. The stars know what is happening here on earth. The poet says that we cannot touch the petals of a flower in our garden without disturbing the stars in the heavens. The stars will know that we have touched a petal of a flower. The whole universe is one living, integrated, complete organism which is the body of the Creator, the Absolute. (5/61p)

17. విశ్వం యావత్తు ఒక సమగ్ర కార్యవ్యవస్థ, మరియు ప్రపంచమునందు ఒక భాగానికి, మరియొక భాగానికి మధ్య దూరము లేదు. ఇక్కడ భూమిమీద ఏమి జరుగుతుందో నక్షత్రాలకు తెలియును. ఒక కవి అంటాడు, పైనున్న నక్షత్రాలయందు కలవరం కలుగజేయకుండా మనం మన తోటయందలి ఒక పుష్పపు రేకును సైతం తాకజాలము. పూఁరేకును తాకినట్లు ఆకాశంలోనున్న తారలు తెలిసికొనగలవు. యావద్విశ్వము ఒక సజీవ సమగ్ర పరిపూర్ణ వ్యవస్థ; అదియే సృష్టికర్త అయిన పరమాత్మ యొక్క దేహము.

18. We think that the physical world is inside space, which is Newton's concept. But it is not so. Space is also a part of the world. Einstein's theory of relativity concludes, astonishingly, that matter is nothing but a dent in space. So matter is not existing independent of space. You will be wondering how space, which looks like emptiness, can create mountains and stones, and so on. Actually, space is not empty. (5/61p)

18. భౌతికజగత్తు ఆకాశము (స్పేస్) లోనున్నదని మనం భావించుదుము – ఇది న్యూటన్ పరికల్పన. కాని అట్లు లేదు. ఆకాశమున్నూ ప్రపంచములో ఒక భాగము. ద్రవ్యము (మేటర్) ఆకాశములో ఒక 'గుర్తు' (డెంట్) లాంటిదని ఆశ్చర్యజనకముగా ఐన్‌స్టీన్ తన సాపేక్ష సిద్ధాంతమునందు తేల్చిచెప్పినాడు. కావున ఆకాశం కంటె వేరుగా స్వతంత్రంగా ద్రవ్యము ఉనికిని కలిగియుండదు. శూన్యము వలె కనిపించే ఆకాశము రాళ్ళను, పర్వతాలను మొదలగువాటిని ఎట్లు సృష్టించుచున్నదో మీకు ఆశ్చర్యము కలుగకమానదు. వాస్తవానికి ఆకాశము శూన్యము కాదు.

19. In the Taittiriya Upanishad we are told that space manifested from the supreme Absolute. We should not consider space to be an empty vacuum. It is a subtle form of the future manifestation of the solid universe. From space came the vibration of what we call air. The friction created by the movement of air created heat, which we call fire. The condensation of the heat of fire became water, and the solidification of water became earth. (5/61p)

19. ఆకాశము పరమపురుషునినుండి వ్యక్తమైనదని తైత్తిరీయోపనిషత్తు నందు మనకు చెప్పబడినది. ఆకాశము ఖాళీగానున్న శూన్యమని మనము తలపోయరాదు. భవిష్యత్తునందు ఘనరూపముగా వ్యక్తమయ్యే విశ్వమునకు సూక్ష్మరూపమది. ఆకాశము నుండి ప్రకంపనము ద్వారా మనము పిలిచే వాయువు ఏర్పడినది. వాయువు కదలిక ద్వారా జనించిన ఘర్షణ వలన ఉష్ణము పుట్టి, మనం పిలిచే అగ్ని ఏర్పడినది. అగ్ని యొక్క వేడిమి సమీకృతమై నీరు ఏర్పడినది. నీరు ఘనీభవనం చెంది భూమి ఏర్పడినది.

20. The earth principle in us creates hunger for food, the water principle in us creates thirst, the fire principle in us requires us to warm ourselves, the air principle in us wants us to breathe fresh oxygen, and the space principle in us requires us to have accommodation. So there is nothing in the human body except these five elements, which came from the Supreme Being. (5/62p)

20. మనలోనున్న భూ తత్వము వలన ఆకలి ఏర్పడుచున్నది; మనలోని జల తత్వము దాహమునుత్పన్నమొనర్చును; మనలోని అగ్ని తత్వము మనకు కావలసిన ఉష్ణము నందించును; మనలోని వాయు తత్వము పరిశుభ్రమైన ఆక్సిజన్‌ను పీల్చుకొనునట్లు చేయును; మనలోని ఆకాశ తత్వము మనకు వసతిని కల్పించును. కావున మానవదేహములో పరమ పురుషునినుండి లభించిన ఈ పంచభూతములు తప్ప మరేమియు లేదని తెలియుచున్నది.

21. The theory of relativity of Einstein declares that space is everything. You may be wondering how space is everything. Space is not emptiness. When the dissolution of the universe takes place, the earth will melt into water, the water will get dried up by the heat of fire, the fire will get extinguished by air, the air will merge into space. Then no universe will be there. We will all go into it. And the space will enter into the Absolute so that after the *pralaya*, or the dissolution, the original Supreme Being alone will be there. (5/63p)

21. ఐన్‌స్టీన్ ప్రతిపాదిత సాపేక్షసిద్ధాంతము ఆకాశమే సర్వస్వమని ప్రకటించు చున్నది. ఆకాశమే సర్వస్వమంటే నీవు ఆశ్చర్యపోవుదువు. ఆకాశమంటే శూన్యము కాదు. విశ్వప్రళయము సంభవించినప్పుడు భూమి జలములో కరిగిపోవును; జలము అగ్నిలో దాని వేడిమికి ఆవిరి అగును; అగ్ని వాయువులో ఆర్పివేయబడును; మరియు, వాయువు ఆకాశమునందు మిళితమగును. అప్పుడు విశ్వమనేది ఉండదు. మనమందరము దానిలోనికి తరలిపోవుదుము. ఇక, ఆకాశము పరమాత్మలో ప్రవేశించగా, ప్రళయము తరువాత మూల పరమాత్మ ఒక్కటే మిగిలి ఉండును.

22. Who wants a long life if it is a life of bondage? There is no real acceptance in our heart of hearts of the fact that life is a bondage. Life is also a satisfaction. Though it is a topsy-turvy satisfaction, it is a satisfaction. This is the reason why we cannot free ourselves from the bondage of life. One activity cannot free us from another activity, because a golden chain and an iron chain are both chains only. The joys of life are also the bondage of life. (6/68p)

22. జీవితం బానిసత్వమే అయితే దీర్ఘాయుష్షును ఎవరు కోరుకొందురు? జీవితమంటే బానిసత్వమని అంటే హృదయాంతరంగంలో మనం ఒప్పుకొనము. జీవిత మంటే ఒక సంతృప్తి. అది సంతృప్తే కాని తల్లక్రిందులైె ఉన్న సంతృప్తి. మనము మన బానిసత్వమునుండి స్వేచ్ఛాయుతులము కాలేకున్నాము; ఎందుచేతననగా శృంఖలము ఇనుపదైనా, పసిడిదైనా రెండునూ శృంఖ లాలు మాత్రమే. జీవితములోని సంతోషాలు సైతం బంధనాన్నే కలిగించును.

23. Meditation is not a discipline or a religious activity. It is not just sitting somewhere and thinking. It is a merging, an immersion in the total absorption of oneself in that which is inundating us from all sides. It is like the drop contemplating the ocean of which it is a part. This will protect us. If this point is maintained by us, no one can shake a hair of our body, and we will always be in a state of perfect security. "My devotee cannot perish," says Sri Krishna in the Bhagavadgita. (6/71p)

23. ధ్యానమంటే ఒక పాఠ్యాంశమో, లేక ఒక ధార్మిక ప్రక్రియయో కాదు. అది ఒక చోటున కూర్చొని చింతించుటయు కాదు. మనలను ఆవరించి తనలో అన్నివైపుల నుండి కలుపుకొనిన పరిపూర్ణ పరమాత్మలో మిళితమగుటయే! అది. సాగరాన్ని ధ్యానిస్తున్న దానిలోనే ఒక భాగమైయున్న ఒక నీటిబిందువు వంటిది. అది మనలను సంరక్షించును. ఈ ఒక్క విషయము మనచే పరిపోషింప బడుతుంటే ఎవ్వరును మన దేహపు ఒక్క రోమమునైనా కదుపజాలరు; అప్పుడు మనం సదా పూర్తి రక్షణవలయంలో ఉండిపోదుము. "నా భక్తుడెన్నటికిని చెడిపోడు" అని శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో నుడివినాడు.

24. The perpetual calling manifests itself in the various forms of the restlessness of life, the dissatisfactions and the sense of nothing being all right, of everything being finite. This kind of feeling of nothing being all right arises on account of a call from above. The Infinite is calling the finite; therefore, it feels restless here, and you feel restless always, perpetually. Never will you be at rest until the summoning is responded to properly. The Infinite in us has to respond to the Infinite above. Then only can you immerse yourself in the nectarine ocean of Infinity. (6/72p)

24. జీవితంలో అనేక రకాల అవిశ్రాంతత, అసంతృప్తత మరియు ఏదియు సవ్యంగా లేదనెడి భావము ప్రతీది అంతవంతమనెడి అనేక భావములతో నిరంతరంగా పిలుపు వినబడుచుండును. పరిపూర్ణత అపరిపూర్ణతను పిలుచుచున్నది; అందుచే అది ఇక్కడ అవిశ్రాంతతతో మనుగడ సాగించు చున్నది, మరియు నీవు సదా అవిశ్రాంతంగానే నిరంతరము ఉంటున్నావు. (పరమాత్మ) పిలుపుకు సరియైన రీతిలో స్పందించకపోతే నీవు ఎన్నడును విశ్రాంతినొంజాలవు. మనలో నున్న 'అంతవంతము' పైనున్న 'అనంతము'నకు ప్రతిస్పందించాలి. అప్పుడు మాత్రమే నీవు అనంతమైన అమృత సాగరమునందు మునకలిడుదువు.

25. A thing looks beautiful only when it is symmetrical, perfect. That is the beauty of the soul. The soul is symmetrical, perfect equilibrium, inclusive, complete. When that gets reflected through this pattern of being, we say it is a beautiful. That is the power of music, painting, dance. They look beautiful because they attract the perfection of the soul by their gestures and arrangement of things. God is the original of this reflected image. If you can think that, it is wonderful. (7/74p)

25. ఒక వస్తువు సౌష్టవంగా పరిపూర్ణంగా ఉన్నప్పుడు మాత్రమే! సౌందర్యవంతముగా కనిపించును. అదియే! ఆత్మ సౌందర్యము. సౌష్టవంతో, పరిపూర్ణ నిశ్చలతతో, సర్వమును మిళితమొనర్చుకొనునట్టిదై, పూర్ణత్వముతో పరిఢవిల్లేదే ఆత్మ! వ్యష్టిచట్రము ద్వారా ఎప్పుడైతే ప్రతిఫలిస్తుందో అది అందంగా ఉందని మనమందుము. సంగీతము, చిత్రలేఖనము, నాట్యము ఇత్యాదుల శక్తి అట్టిది. ఈ ప్రతిఫలిస్తున్న ప్రతిబింబమునకు మూల బింబమే! దైవము. దానిని గనుక నీవు చింతించగలిగితే అది ఆశ్చర్యజనకముగా ఉండును.

26. If you can love everything at one stroke without excluding anything, that is love of God. If you love one thing excluding something else, that is ordinary, perishable love. You are thinking only one thing: something here, something there. Put all things together and, in one stroke, love it. The whole universe is a beautiful object. Love it as the body of God, and see the beauty.(7/75p)

26. నీవు దేనినీ విస్మరించకుండా ఒక్కపెట్టున ప్రతిఒక్కదానిని ప్రేమిస్తుంటే అది దైవప్రేమ అవుతుంది. ఒకవస్తువును దానిలో కొంతభాగాన్ని మినహాయించి ప్రేమిస్తుంటే దానిపట్ల నీ ప్రేమ సామాన్యమైనది, అంతవంతమగు నట్టిది. ఇక్కడ కొంత మాత్రము, అక్కడ కొంత మాత్రముగా నీవొక వస్తువును మాత్రమే ప్రేమిస్తున్నావు. అంతటినీ కలిపి ఒక్క పెట్టున దానిని ప్రేమించుము. ఈ విశ్వమంతయు ఒకానొక అందమైన వస్తువు. దానిని దేవుని దేహముగా సంభావించి అప్పుడు దాని అందాన్ని పరికించుము.

27. Faith is the greatest qualification of a spiritual seeker. If you have no faith in anything, and you are a doubting Thomas, doubting everything—you will fritter away your time and energy by thinking. A serious-minded spiritual seeker need not have to run from place to place. The world is ready to offer itself at your service if you really demand it. The world says, "Here I am." Even God says,"Here I am." (8/77 p)

27. ఒక ఆధ్యాత్మిక సాధకునికి విశ్వాసమే! ఒక గొప్ప అర్హత. నీకు దేనిపట్ల విశ్వాసము లేకుండా ప్రతిదానియందు అనుమానముతో ఉండే 'అనుమానపు పిశాచి'గా ఉంటే ఆలోచనతో నీ కాలాన్ని, శక్తిని వృథాపరచుకొందువు. నిష్ఠాగరిష్టుడైన ఒకానొక ఆధ్యాత్మిక సాధకునకు ఒకచోటినుండి మరియొక చోటునకు పరుగిడనవసరము లేదు. నీవు నిజంగా అభిలషిస్తున్నవాడవైతే నీకు దాసోహం అవ్వడానికి ప్రపంచం సిద్ధంగా ఉన్నది. "నేనిక్కడ ఉన్నాను" అని ప్రపంచమనును. దైవము సైతం "నేనిక్కడ ఉన్నాను" అని ప్రకటించును.

28. You should have a liberal heart and a charitable nature, and the capacity to feel in an expanded manner and be good in your heart, and be essentially a good person. If you are a good person, everyone will know it even by looking at your face. Goodness is said to be the visible form of godliness. Only a person who is godly in some measure can be a really good person. (8/80 p)

28. ఉదార హృదయాన్ని, దానగుణాన్ని, విశాలదృక్పథాన్ని కలిగి మంచి హృదయంతో ఒక మంచి సంపూర్ణ వ్యక్తివి కమ్ము. నీవు మంచివ్యక్తివి అయితే నీ ముఖాన్ని చూచియే ప్రతివారున్నూ దానిని గ్రహించగలుగుదురు. దైవత్వానికి దృశ్యరూపమే మంచితనమని అందురు. ఎంతో కొంతమేరకు దివ్యత్వమును కలిగియున్న వ్యక్తి మాత్రమే నిజంగా మంచి వ్యక్తి కాగలుగును.

29. God has not created the world from sorrow; He has created it out of His bliss. The world does not proceed from sorrow to sorrow, but from bliss to bliss, if only we are agreeable to cooperate with this inclusiveness of God's creation and set aside the egoistic exclusiveness of keeping ourselves apart from the things of the world. If you are a friend of the world, the world will be your friend, and God also is your friend. (8/83p)

29. దుఃఖము నుండి దేవుడీ ప్రపంచాన్ని సృష్టించలేదు; తన పరమానందమునుండి అతడు దానిని సృష్టించినాడు. మనము దేవుని సృష్టియందలి సర్వమును నిబిడీకృత మొనర్చుకొను తత్వమునకు సహకరించాలని అంగీకరిస్తూ, ప్రాపంచిక వస్తుజాలము నుండి మనలను అహంకార పూరితంగా త్రోసిరాజని ప్రక్కన పెట్టినట్లయితే -- ఈ ప్రపంచము దుఃఖమునుండి దుఃఖమునకు కాక, పరమానందము నుండి పరమానందమునకు పయనించును. నీవు ప్రపంచానికి మిత్రుడవైతే ప్రపంచము నీకు మిత్రుడగును, మరియు దేవుడు కూడ నీకు మిత్రుడగును.

30. At the cinema, you are at a distance from the screen and it looks very beautiful. But if you go near the screen and put your nose to it, then you will not see anything there. Everything is artificial. Our joys are artificial. Therefore, do some self-investigation, some analysis of yourself. There is neither good nor bad anywhere, neither beautiful nor ugly; the mind makes it so. Therefore, train your mind properly. (9/86 p)

30. సినిమాహాలులో నీవు తెరనుండి కొంత దూరము నందున్నచో అప్పుడది చాల అందముగా అగుపడును. కాని నీవు తెర చెంతకు చేరి చూచుచున్నట్లయితే నీవు అక్కడ అప్పుడు ఏమియును చూడజాలవు. ప్రతిదియు కృతకము. మన సంతోషాలు కృతకము. అందువలన, నీవు కొంత ఆత్మావలోకనము చేసికొని నీ గుఱించి ఆత్మవిశ్లేషణ చేసికొనుము. ఎక్కడను మంచిగాని, చెడుగాని లేదు; అందము గాని అందవికారతగాని లేదు. మనస్సు గావించే టక్కరి చేష్ట అది. కావున మనస్సుకు సరియైన శిక్షణ ఇవ్వవలయును.

31. Existence should go with knowledge. In our traditional parlance we say *sat* and *chit* should go together. We cannot have *sat* without *chit* or *chit* without *sat*. Consciousness minus existence is unthinkable. Consciousness must exist, and existence should not be minus consciousness. When *sat* and *chit*—existence and consciousness—combine, we feel that we have achieved our purpose. (10/89p)

31. ఉనికి జ్ఞానముతో కలిసి పయనించాలి. మన సంప్రదాయానుగుణముగా, సత్ మఱియు చిత్ కలిసి తోడుగా పయనించాలి. చిత్ లేకుండా సత్ , అలాగే సత్ లేకుండా చిత్ లను మనము కలిగియుండజాలము. ఉనికి లేని చైతన్యమును మనమూహింపజాలము. చైతన్యము ఉనికిని కలిగిఉండాలి, మఱియు చైతన్యమును మినహాయించి ఉనికి ఉండనేరదు. ఎప్పుడైతే సత్ మఱియు చిత్‌లు అనగా ఉనికి మఱియు చైతన్యములు కలిసి ఉంటాయో మనము మన లక్ష్యాన్ని సాధించినట్లు భావింతుము.

32. There is a universal survival instinct in each person. This basic hidden potential for an unlimited existence contradicts the existence of other people, so you want to defeat the very possibility of the existence of other people. This is done either by war and destruction, or by friendship so that they will not harm you. Either by love or by hatred you can subjugate other people. In hatred you violently put them down; in love they become subservient to you. (10/90p)

32. జీవిస్తూ ఉండాలనే అభిలాష విశ్వవ్యాపకముగా ప్రతి వ్యక్తియందు ఉండును. అపరిమితంగా జీవించి ఉండాలనే ఈ తీవ్రమైన కోరిక ఇతర వ్యక్తుల జీవిత కాలానికి మట్టుపెట్టునదగును; కావున వ్యక్తుల జీవితాన్ని కాలరాయాలని అభిలషింతువు. యుద్ధము మరియు విధ్వంస కాండ ద్వారాకాని, లేక మిత్రత్వము ద్వారా కాని వారు నీకు హాని చేయకుండా చూసుకొందువు. ప్రేమ లేదా ద్వేషము ద్వారా నీవు ఇతరులను అణచివేయువచ్చును. ద్వేషము ద్వారా అయితే హింసాత్మకంగా అణచివేయుదువు; ప్రేమ ద్వారా వారిని నీ సేవకులుగా చేసికొందువు.

33. Even if one is granted rulership of the whole world, there will be a desire to know what is above the earth. People fly to the moon and to other planets. They want to abolish space and time. We do not like this conditioning of our existence by the time process, because the time process is another name for subjection to death. Time kills, and space limits; neither of them is all right for us, so we want to overcome them. (10/91p)

33. ప్రపంచము మొత్తానికి చక్రవర్తి పదవి నిన్న లంకరించి నను భూతలానికి పైనున్నదేమిటో తెలిసి కొనాలనే కోరిక ఉంటుంది. చంద్రమండలానికో, ఇతర గ్రహాలకో జనులు ఎగురుదురు. వారు దేశకాలాలను నిర్మూలించాలని కోరుకొందురు. మన జీవితము మీద (ఉనికి మీద) కాలము యొక్క ఈ పెత్తనమును ఇష్టపడరు. ఎందుచేత ననగా కాల గమనమనేది మరణ మునకు లోనగుటకు మరొక పేరు. కాలము వధించును, ఆకాశము పరిమితమొనర్చును; ఈ రెంటియందేదియు మనకు సరిపడదు, కావున మనము వాటిని అధిగమింప గోరుదుము.

34. We would like to be as wide as space. Though that is a tall desire, we try to approximate ourselves to that desire by widening the jurisdiction of our property. All law depends upon the law of universal dimensionless infinity and infinite knowledge, omniscience, omnipotence, omnipresence. This is what we want. Omnipresence, omniscience, omnipotence— without this we cannot be happy. So until we reach God, we feel miserable. (10/91p)

34. మనము ఆకాశమంత విశాలముగా ఉండదలచుదుము. అది అతిపెద్ద కోరికయే అయినప్పటికి, మనలను ఆ కోరిక దరిదాపులకైనా చేరేటట్లు మన ఆస్తి పరిధిని విస్తృతపరచుకొన జూచుదుము. సమస్త చట్టాలు సార్వత్రికమైన అపరిమితమైన అనంతత్వము మఱియు అనంతజ్ఞానము, సర్వజ్ఞత, సర్వశక్తిమత్వము, సర్వాంతర్యామిత్వముల శాసనాలమీద ఆధారపడి యుండును. ఇది లేకున్నచో మనము ఆనందముగా ఉండజాలము. కావున మనము దేవుని చేరనంత వరకు దుఃఖభాజనులుగానే ఉందుము.

35. The whole universe is filled with God. Therefore, any operation is God's operation, but due to our subjection to the sense organs, we externalise them and make ourselves feel that they are objects. There are no objects of sense. They are spatialised contortions of the very same omnipresent existence, and they make us feel that God is outside and that the object of our desire is outside. It is not outside; it is not inside. It is everywhere. (10/92p)

35. విశ్వమంతయు దేవునిచే నింపబడినది. కావున ఏ కార్యమైనను దేవుని కార్యమే, కాని మనము జ్ఞానేంద్రియాలకు లోబడియుండుటచే మనము వాటిని బహిర్ముఖమొనర్చుట వలన, వాటినే దృశ్యవస్తువులుగా మనము భావించు చుందుము. ఇంద్రియ వస్తువులనేవి లేవు. సర్వత్రా ఉన్నట్టి ఉనికి యొక్క ప్రాదేశిక మెలికలవి. అవి దేవుడు బాహ్యమునందున్నాడనే భావనను, మఱియు మనం వాంఛించే వస్తువు బాహ్యము నందున్నదనియు భావించునట్లు చేయును. అది బాహ్యము నందు లేదు; అది లోపలను లేదు. అది అన్ని చోట్ల ఉన్నది.

36. How will you make that which is everywhere your property? Desire has no meaning. Your desire can be fulfilled only if you possess that which is everywhere. Now, how is it possible, when that which is everywhere includes you also? Who is to possess what? So man is a fool, finally. He doesn't understand anything. He requires a new education. (10/92p)

36. ప్రతిచోటున ఉన్నదానిని నీ ఆస్తిగా ఎట్లు చేసికొనగలుగుదువు? వాంఛ అనే దానికి అర్థం లేదు. సర్వత్రా ఉన్నట్టిదానిని సొంతం చేసుకొనగలిగితే నీ వాంఛను ఈడేర్చుకొన గలుగుదువు. ఇప్పుడు, సర్వత్రా ఉన్నదానియందు నీవును ఉన్నందున అది ఎట్లు సంభవము? ఎవరు దేనిని పొందుదురు? కావున, అంతిమంగా మనిషి ఒక మూర్ఖుడు. అతనికి ఒక క్రొత్తపాఠము అవసరమున్నది.

37. Aloneness in this world... Even the state of liberation is called aloneness. Because of that term, in Sanskrit it is called *kaivalya* moksha. To be alone is to be in a state of liberation. That is called moksha. Suppose a person has no relations. That person may feel alone. A person has lost all property. He feels alone. Sannyasins who renounce everything go to a mountain top, sit there and calmly meditate. They feel alone. There is a strange type of aloneness which is connected with our feeedom. (11/93p)

37. ఈ జగత్తు ఒంటరిది...ఒంటరితనమును మోక్షమందురు. ఆ పదము వలననే సంస్కృతమునందు దానిని కైవల్యమోక్షమందురు. ఒంటరిగా ఉండటమంటే మోక్షసిద్ధియందున్నట్లే. అదియే! మోక్షము. బంధువులెవరు లేని వ్యక్తిగాని, సర్వస్వమును పోగొట్టుకొనిన వ్యక్తిగాని ఒంటరితనము అనుభవించవచ్చు. సర్వమును త్యజించిన సన్యాసులు ఒక కొండ పైభాగమునకు ఎక్కి, కూర్చొని, మౌనంగా ధ్యానము చేసికొనుచుండవచ్చును. వారును ఒంటరితనమును అనుభవించుదురు. మరియొక వింతైన ఒంటరితనము కలదు; ఇది మన స్వేచ్ఛతో ముడిపడియుండును.

38. This great technique of meditation is the ultimate solution for our misery in this world. Our misery is not due to poverty of money, land, and so on. Our misery is due to the terrible, inextricable bondage of limitation created by space and time; that is all. Can you include space in your consciousness so that you will never feel that there is space outside you. Nobody can think that he is space itself. Space is endless. Space does not end anywhere. You should not think that space is a dead thing. (11/96p)

38. ధ్యానవిషయకమైన ఈ గొప్ప శిక్షణయే ఈ జగత్తులోని మన దుఃఖాలకు పరిష్కారము. మన దుఃఖాలకు కారణము ధనము, భూమి వంటివి లేకపోవుట వలన కాదు. మన దుఃఖాలకు కారణము దేశకాలాలచే ఏర్పడిన భయంకరమైన, తొలగించశక్యముకాని పరిమితినొందిన బానిసత్వము; అంతయు అదియే! ఆకాశమును నీ చైతన్యమునందు మిళితమొనర్చుకొని అది నీకు బాహ్యమునందు లేదని భావించగలవా? ఎవ్వరును తానే ఆకాశమని భావింపజాలరు. ఆకాశము అపరిమితము. అది ఎక్కడను అంతము కాదు. ఆకాశమును ఒక మృత పదార్థమని నీవు భావింపరాదు.

39. If you want to reach God, you have to think like God. You cannot go on thinking like a foolish person and then attain God. Only equals meet each other; unequals cannot meet each other. If you are equal to God, you will meet God. You will be terrified and think, “How I can be equal to God?” This is because you forget that you are included in God. If God is everywhere, you are also inside Him. (11/97p)

39. నీవు దేవుని చేరుకొనాలంటే నీవు దేవునివలె ఆలోచించాలి. నీవు ఒక మూర్ఖునివలె చింతించుకొంటూ పోయి దేవుని పొందజాలవు నీవు దేవునితో సమమైనప్పుడు నీవు దేవుని పొందగలవు. భయ భ్రాంతులకు లోనై నీవు “నేను భగవంతునితో ఎట్లు సమానం కాగలను?” అని ఆలోచించుదువు. భగవంతునిలో కలిసియున్నావని నీవు మరచుటయే దీనికి కారణము. సర్వత్రా దేవుడుంటే అతనిలోపలనే నీవు ఉందువు.

40. A human being's thought cannot contact God-thought. It is only God-thought that can contact God-thought. Nobody can imagine such things. If this can continue, if you do not forget this idea and are drowned in this thought, in this birth itself you will get liberation. There is no need of going on doing *japa* and running about on *yatras*, pilgrimages. The whole world will melt into you and the doors of heaven will be opened instantaneously. (11/98p)

40. మానవుని ఆలోచన దేవుని ఆలోచనను ఆకళింపుచేసికొన జాలదు. దేవుని ఆలోచనయే! దేవుని ఆలోచనను ఆకళింపు చేసికొనగలదు. అట్టి విషయాలను ఎవ్వరును ఊహించలేరు. ఈ విషయాన్ని మఱువక కొనసాగిస్తూ అదే ఆలోచనలో మునిగిపోతే ఈ జన్మలోనే నీవు మోక్షమునొందుదువు. అదే పనిగా జపమును చేయడం, తీర్థయాత్రలు చేయడం వంటివాటి అవసరం లేదు. యావత్ప్రపంచము నీలో కరిగి లీనమైపోయి, స్వర్గద్వారాలు అదే క్షణములో తెరుచుకొనగలవు.

41. The ego is a pressure inside us which retains the idea that the shallow, balloon-like existence is existing. It is called *maya*, *avidya*, and so forth. The ego is a kind of devilish influence which makes us feel that we are independently existing. Even the stars are controlling you. The sun and moon and space-time, everything is controlling you. So what is your importance? That false imagination of importance is the ego. (12/102p)

41. అహంకారము మనలో ఉన్న ఒక ఒత్తిడి; అది గాలిబుడగ వంటి శూన్యమైన ఊహను చేయుచుండును. దానిని మాయ, అవిద్య మొదలగు పదాలతో పిలుచుదురు. మనము స్వతంత్రంగా ఉనికిని కలిగియున్నామని మనం భావించునట్లు చేయు ఒకరకమైన దుష్ట ప్రభావమే అహంకారము. సూర్యుడు, చంద్రుడు, దేశకాలాలు, ప్రతీది నిన్ను నియంత్రించును. కావున నీ ప్రాముఖ్యత ఏమి ఉన్నది? ప్రాముఖ్యత కలదని అపసవ్య ఊహచేయునదియే అహంకారము.

42. No commentator has properly explained the Brahma Sutra. B.S. 3.4.48. The meaning of this sutra is, the life of a householder is integral. Unfortunately, all the commentators of the Brahma Sutra are Sannyasins. No Sannyasin will accept that the householder is leading an integral life. They say Sannyasa is higher. Here also, there is some prejudice. We should never bring ideas of higher and lower in the scheme of things. (12/103p)

42. బ్రహ్మసూత్రాలలో 3.4.48 వ సూత్రాన్ని ఎవ్వరును సరిగా వ్యాఖ్యానించలేదు. గృహస్థుడు సమగ్రమైనవాడు అని ఈ సూత్రార్థము. దురదృష్టవశాత్తు బ్రహ్మసూత్రాల వ్యాఖ్యాతలందఱున్నూ సన్న్యాసులే. గృహస్థు సమగ్ర జీవితాన్ని జీవిస్తున్నాడంటే ఏ సన్న్యాసియు ఒప్పుకోడు; వారు సన్న్యాసమే! ఉన్నతోన్నతమైనదని అందురు. ఇక్కడ కూడ కొంత పక్షపాత ధోరణి కలదు. విషయ కార్యాచరణ పథకమునందు ఉన్నతము మఱియు నిమ్నము అనే భావనలకు మనమెన్నడును తెర ఎత్తరాదు.

43. Morality also differs. It is not a universally unanimous thing. There is a village near Mussoorie where each lady has five husbands. The social workers in India went there, and were discussing with them. One lady said, "Listen. You should not have many husbands." They all laughed. "Oh, poor lady! You are a very selfish person. You have only one husband! I don't want to talk to you. Go." The social welfare workers came back defeated. (12/104p)

43. నైతికత కూడ వేర్వేరుగా ఉండును. అది సార్వజనీకముగా ఒకేవిధంగా ఉండదు. ముస్సోరీకి సమీపములో ఒక గ్రామము నందు ప్రతి స్త్రీ ఐదుగురు భర్తలను కలిగి యుందురు. సామాజిక కార్యకర్తలు అచ్చటికి వెళ్ళి, "చూడండి, మీరు ఎక్కువమంది భర్తలను కలిగి యుండరాదు" అని ఆ స్త్రీలతో అనిరి. దానికి వాళ్ళు నవ్వి, "మీరు నిర్భాగ్యులు మఱియు స్వార్థపరులు. మీకు ఒక్క భర్తయే ఉండునా! పోండి, మేము మీతో మాట్లాడదలచుటలేదు" అని అన్నారట. పరాజిత మనస్కులై సాంఘికసంక్షేమ కార్యకర్తలు వెనుకకు మరలిరి.

44. Some say we can only be near God, some say we can be in the vicinity of God, some say we can be in the kingdom of God, some say we can sit near God, and some say we can be God Himself. All these ideas arise on account of our way of thinking. As we think, so we will become. The kind of freedom we expect will be the freedom we will get. (12/106p)

44. కొందరు మనం దేవునికి సమీపముగా మాత్రమే ఉండగలమందురు; కొందరు మన దేవుని పరిసరాలలో మాత్రమే ఉండగలమందురు; మరికొందరు దేవుని రాజ్యములో ఉండగలమందురు; కొందరు దేవునికి సమీపముగా ఆసీనులై ఉండగలుగుదుమని అందురు; అయితే, మనమే దేవుళ్ళమని కొందరు అందురు. మన ఆలోచనావిధానము ననుసరించి ఈ భావాలు ఉత్పన్నమైనవి. మనమెట్లు ఆలోచింతుమో అటులనే మనమగుదుము. ఏ రకమైన స్వేచ్ఛను మనము అభిలషించుదుమో అటువంటి స్వేచ్ఛనే మనము పొందుదుము.

45. A person whose mind is centred in the indivisible Absolute is more than a super-individual. He is cosmic relation; he is God Himself. Sannysins are respected as God Himself, not because they have a shaven head and wear an ochre cloth, but because their mind is centred in the Absolute. (12/110p)

45. ఏ మానవుని మనస్సయితే అవిభాజ్యుడైన పరమాత్మ యందు కేంద్రీకరింపబడి ఉంటుందో అట్టివాడు ఉత్కృష్ట మానవుడు. అతడు విశ్వసంబంధీకుడు; అతడు స్వయంగా దేవుడే! తలను బోడి చేసుకొనుట వలన, కాషాయాంబరాలను ధరించుటవలన గాక, వారి మనస్సులు పరమాత్మయందు కేంద్రీకరింపబడి యుండుటచేత సన్న్యాసులు భగవత్స్వరూపులుగా గౌరవింపబడుదురు.

46. You must have seen magicians performing tricks. The magician can produce things that are not really there. A magician can appear to eat broken glass, drink nitric acid and spit fire from his mouth, though actually that does not take place and it is only a peculiar psychological trick that the magician is playing. It is just a trick, but a trick, which is just an operation of a particular kind, looks like an existent thing—a creation, as it were. This is an attempt to explain whether God created the world. (13/115p)

46. ఇంద్రజాలికుడు కనికట్టువిద్యలను ప్రదర్శించుటను మీరు గమనించియుందురు. నిజంగా అచ్చటలేని వస్తువులనాతడు సృష్టించగలుగుచుండును. అతడు గాజుముక్కలను తినుట, నత్రికామ్లమును త్రాగుట, నోటి ద్వారా నిప్పులను క్రక్కుట వంటి పనులను ప్రదర్శించును; నిజమునకవి జరుగవు; అతడు చేయు మనస్సును మభ్యపెట్టే చమత్కారములు అవి. అది కేవలము ఒకానొక వింతయైన కనికట్టు ప్రదర్శన; అచట అతడు వస్తువులను సృష్టించుచున్నట్లు కనపడును. దేవుడు ప్రపంచాన్ని సృష్టించాడా, లేదా అనేదానిని వివరించడానికి ఇది ఒక ప్రయత్నము.

47. In one of the Upanishads, God Himself is considered as a magician. (S.U. 4.10) is the sloka in the Upanishad. The visible, solid world is the magical show performed by God, who is the magician. The question of whether God created the world does not arise. We say two and two make four. Do two and two create four? It is a law. If two and two cannot be said to be manufacturing a thing called four, God cannot be said to be manufacturing this world. (13/117p)

47. ఒకానొక ఉపనిషత్తునందు దేవుడే ఇంద్రజాలకుడిగా తలపోయబడినాడు. (శ్వేతాశ్వతరోపనిషత్తు శ్లోకం 4.10) ద్రవ్యముతో కనిపించే దృశ్యజగత్తు దేవుడనే ఇంద్రజాలకునిచే ప్రదర్శింపబడుచున్న గారడీ విద్యయని తెలుపబడినది. దేవుడు జగత్తును సృష్టించాడా లేదా అనే ప్రశ్న తలఎత్తదు. మనము రెండు, రెండు కలిపితే నాలుగు ఏర్పడుతుందని అంటాము. రెండు, రెండు కలిసి నాలుగును ఉత్పత్తి చేయుచున్నదా? అది నియమము. రెండు, రెండు కలిసి నాలుగును ఏర్పాటుచేయలేకపోతే, దేవుడు ఈ ప్రపంచాన్ని ఏర్పాటుచేసియుండలేడని చెప్పవచ్చును.

48. The whole complex of space, time and causation which God has created is operating systematically, like an organism of the body. The universe is operating—not me, not anybody else. If this consciousness can be maintained by us, the world shall be our friend. If the body is not a friend of the finger, it will not be able to lift it. The finger is not a property of the body. It is not a belonging; it is me. (14/121)

48. దేవుడు సృజించిన దేశ, కాల, కారణాలనే మొత్తం సంక్లిష్ట వ్యవస్థ దేహవ్యవస్థ వలె క్రమబద్ధతతో పనిచేయు చున్నది. విశ్వము నా వలనగాని, ఎవ్వరిచేతగాని కాకుండా-- నడచుచున్నది. ఈ చైతన్యము మనచే నడుప బడుచు ఉంటే జగత్తు మనకు ఒక మిత్రుడగును. వ్రేలు దేహమునకు మిత్రుడు కాకపోతే అది పైకి లేవదు. వ్రేలు దేహపు సొత్తు కాదు. వ్రేలు దేహానికి చెందిన వస్తువు కాదు; అది (వ్రేలు) తానే (దేహమే!)

49. There are friends in the universe. It is not true that all are enemies. The sun and the moon and the stars and the Ganga and the Himalayas, they are our friends. There were great saints who could speak to the trees and to the leaves. In Italy there was a saint called Saint Francis of Assisi. Birds would gather and perch at his feet when he gave a sermon—sparrows, mynas and little birds. Wolves and jackals used to come when he was giving lectures. He was speaking to Jesus Christ. (14/122p)

49. విశ్వంలో మిత్రులున్నూ కలరు. అందఱూ శత్రువులే అనుట సత్యదూరము. సూర్యుడు, చంద్రుడు, తారలు, గంగ, హిమాలయములు మన స్నేహితులు. చెట్లతోను, ఆకులతోను మాట్లాడే గొప్ప మహర్షులు కలరు. ఇటలీలో సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసి అనే అతడు ఉండేవారు. అతడు కీర్తన చేస్తే పిచ్చుకలు, మైనాలు, చిన్న పక్షులు వచ్చి అతని పాదాలను ముద్దాడేవి; తోడేళ్ళు, నక్కలు అతని సువార్తలను వినేవి. ఆయన జీసస్ క్రీస్తుతో మాట్లాడుచుండెడివాడు.

50. Sri Krishna blew the flute. That flute drew all the cattle and all the people. Men, women, children ran to him because it was the flute of the cosmos—God calling. When God calls everybody runs, like rivers running to the ocean. You are opening the physical eyes, but the inner eye is not opening. Your intellectual eye, emotional eye, spiritual eye should open. You are not seeing yourself with your eyes. (14/123p)

50. శ్రీకృష్ణుడు వేణునాదమును వినిపించినప్పుడు అన్ని పశువులు, జనులందరు ఆకర్షితులయ్యేవారు. ఆ వేణువు విశ్వదత్తమగుటచే ధ్వని దైవదత్తమై ఆడ, మగ, పిల్లలు అటువైపు పరుగెత్తెడివారు. సాగరమువైపు నదులన్నీ ప్రవహించునట్లు దైవము పిలిస్తే సర్వులు పరుగిడుదురు. మీరు మీ భౌతికనేత్రాలను తెరచుచున్నారు, కాని అంతరనేత్రాన్ని తెరచుట లేదు. మీ జ్ఞాననేత్రము, ఉద్వేగపూరిత నేత్రము, ఆధ్యాత్మిక నేత్రములు తెరువబడాలి. మీరు మిమ్ములను మీ నేత్రములతో చూచుటలేదు.

51. We are on the earth, but we belong to high heaven, another realm from which we have come. There are levels of existence: earthly, astral, celestial, cosmical, causal, the Absolute. There are many levels of being, just as there are molecules, atoms, electrons, magnetic forces, and then powers which are commensurate with all things. If you go on diving deep into the material objects in the world, you will find that basically they are one, which is ruled by a supreme intelligence. (14/124p)

51. మనమందరము భూమిమీద ఉన్నాము, కాని మనం ఉన్నత స్వర్గమునకు చెందినవారము. మనమా ఇతర రాజ్యమునుండి వచ్చినవారము. ఉనికి అనేది భౌగోళికసంబంధితము, సూక్ష్మలోక సంబంధితము, దేవతాసంబంధితము, విశ్వసంబంధితము, పరమాత్మ సంబంధితము అనెడి స్థాయిలలో ఉండును. దృశ్య వస్తువులలో కూడ అణువులు, పరమాణువులు, ఎలక్ట్రానులు, అయస్కాంతశక్తులు, మఱియు వివిధశక్తులతో అన్ని వస్తువులు వాటివాటి పరిమాణము, ప్రాముఖ్యతలకు తగిన విధముగా ఉండును. ప్రపంచములోని ద్రవ్య వస్తువులను తరచిచూస్తే అవి సమస్తము సమున్నత బుద్ధికి అధీకృతమై ప్రాధమికముగా ఏకమాత్రముగా ఉండును.

52. You are intelligent, I am intelligent; we have intelligence in us. This intelligence is a drop of the cosmic intelligence. Just as a drop of water is a part of the ocean, our intelligence, our intellectuality, our rationality, whatever it is, is a drop in the sea of the universal intelligence. We are called *jivas*, individuals, because of the droplet of intelligence that we have got; and the universal intelligence is God. All of you are great people today because you have done great deeds in the previous birth, though you may not remember what deeds you have done. (14/124p)

52. మనమందఱము బుద్ధిజీవులము. ఈ బుద్ధి విశ్వగతమైన బుద్ధితో పోలిస్తే బహుస్వల్పము. సముద్రములోని నీటిబిందువువలె మన బుద్ధి, హేతువు, మరేదైనా సరే, సార్వత్రికబుద్ధిసాగరములో ఒక నీటిబొట్టు లాంటిది. మనకున్న ఈ స్వల్పబుద్ధి కారణముగా మనలను జీవులని పిలవగా, సార్వత్రికబుద్ధి కలవానిని దేవుడని పిలుచుదురు. మీరందఱూ ఈ రోజు గొప్పవారుగా ఉండుటకు కారణము మీ ముందు జన్మలలో మీకు ఇప్పుడు తెలియక పోయినను మంచి పనులను చేసినవారగుటయే!

53. The author is present in the book. In any book that you read, you are actually reading the mind of the author. It is not a printed matter that you are reading; you are remembering the author. That is why even when you chant a mantra it is said you must remember the source of it: *rishi, chandas, devata*. You should not forget the author. When you read a book, you must know who the author is. (15/127p)

53. ఒక గ్రంథమునందు దాని రచయిత ఉండును. మీరు పఠించే మరి ఏ గ్రంథమునందైనను వాస్తవంగా మీరు రచయిత మనస్సును పఠింతురు. ముద్రిత అక్షరాలను కాక, రచయితను మీరు స్మరింతురు. అందువలననే మీరు ఒక మంత్రాన్ని ఉచ్చరిస్తుంటే దాని మూలమును అనగా ఋషిని, ఛందస్సును, దేవతను మీరు స్మరించాలని చెప్పుదురు. రచయితను మీరు మరువ రాదు. మీరు ఒక గ్రంథాన్ని పఠిస్తుంటే దాని రచయిత ఎవరనేది మీరు తప్పక తెలిసికొనాలి.

54. If you remember an author such as Krishna Dvaipayana Vyasa or Vasishtha, their blessings are there. The moment you think of such mighty beings, an energy flows into you. They are not like human beings. They are a pervading influence. Honestly pray: "Mighty Krishna Dvaipayana Vyasa, incomparable in power, omnipotent, I am studying your great teaching in the form of the Srimad Bhagavata." You establish a mighty telepathic communication with these people when you intently pray. These people are wonderful. (15/128p)

54. కృష్ణద్వైపాయన వ్యాసులు లేదా వసిష్ఠులను మీరు స్మరిస్తే వారి దీవెనలను అందుకొందురు. అట్టి మహనీయులను స్మరించిన క్షణముననే నీ లోనికి ఒక శక్తి ప్రవహించును. వారు మానవమాత్రులు కారు. వారి ప్రభావము సర్వత్రా ఉండును. శ్రద్ధగా ఇలా ప్రార్థించండి: "కృష్ణద్వైపాయన వ్యాసభగవన్, శ్రీమద్భాగవత రూపమున ఉన్న తమ గొప్ప బోధనలను పఠించుచున్నాను." అని శ్రద్ధతో మీరు ప్రార్థంచినప్పుడు వారితో గొప్ప భావప్రసరణను ఏర్పరచు కొందురు. వారు అద్భుతమైనవారు.

55. The Cosmic Being is meditating on itself. You are not existing anymore, because you have gone into it. It includes everybody, including you and me, so there is no body to meditate on it. It itself contemplates. As long as you feel that you are meditating, you are not meditating because you have put it out as an object of your perception. Meditation is the consciousness of the Cosmic Being of itself, by itself, for itself. (16/131p)

55. విశ్వపురుషుడు తనమీద తానే ధ్యానించుకొను చున్నాడు. నీవు దానిలో విలీనమైనందున ఇకమీదట నీ ఉనికి ఉండదు. ఆ ధ్యానమునందు నీవు, నేను, సర్వము ఉండును, కావున దానిని ధ్యానించుటకు ఎవ్వరును ఉండరు. అది దానినే ధ్యానించును. ధ్యానిస్తున్నాననే భావనను నీవు కలిగియున్నంత కాలము నీవు ధ్యానించనట్లే యగును, ఏలనన నీవు ధ్యానమును ఒక వస్తువువలె చూచుచున్నావు. విశ్వపురుషుడే తనకు తానే, తన కొఱకే, చైతన్యవంతుడై ఉండుటను ధ్యానము అందురు.

56. I will tell you why the mind is not concentrating. It has a fear that you are losing some glory of the world. But it is stupid to think like that. The glory of the world has gone into it. You will find in it greater glory, and whatever you want, you will get there. You need not move an inch from the place where you are sitting in order to reach God. You need not go to Rameshwaram, Badrinath, and so on. These are all simply unnecessary distractions of the mind. (16/132p)

56. మనస్సేల ఏకాగ్రత నొందదో నేను మీకు తెలిపెదను. నీవు ప్రాపంచిక వైభవాన్ని కోల్పోవుదువని దాని భయము. ఆ విధముగా ఆలోచించుట మూర్ఖత్వము. ప్రాపంచిక వైభవము దానియందే (దేవునియందే) ఉన్నది. దానియందు నీవు మరింత గొప్ప వైభవమును చూచుదువు; నీవు కోరిన ప్రతిదీ అక్కడ నీవు పొందుదువు. దైవాన్ని చేరడానికి నీవు కూర్చొనియున్న చోటునుండి ఒక్క అంగుళమైనను కదల వలసిన అవసరము లేదు. నీవు రామేశ్వరం, బద్రీనాథ్ వంటి చోట్లకు వెళ్ళనవసరము లేదు. ఇవి అన్నియు నీ మనస్సుకు అనవసరమైన వికల్పాలను కల్పించును.

57. In the eighth chapter of the Chhandogya Upanishad this is said. All your forefathers, all your grandfathers, all the kings of this earth, all the emperors right from ancient times, whoever is there, everything will be there. You should not think: "They are all dead and gone, and I am going somewhere after so many years." *In eternity there are no years.* You will find the whole history of the cosmos inside. (16/139p)

57. ఛాందోగ్యోపనిషత్తు అష్టమాధ్యాయములో ఇది చెప్పబడినది: నీ తాతముత్తాతలు, పూర్వీకులందఱూ, పురాతనకాలం నుండి భూమిని పాలించిన రాజులు, చక్రవర్తులు ఎవరైతే ఉన్నారో వారందఱూ, సర్వులు అచ్చట (పైనున్న లోకాలలో) ఉందురు. "వారందఱు చనిపోయిరి; కొన్ని ఏండ్ల తరువాత నేనును ఎచ్చటికో వెళ్ళుదును" అని నీవు అనుకొనరాదు. శాశ్వతత్వము నందు *సంవత్సరాలు ఉండవు.* విశ్వము యొక్క యావ చ్ఛరిత్రను నీవు దానియందు గాంచుదువు.

58. This is a shadow of you; the real you is sitting there. That is why you are being pulled up every minute. You are restless because the real you is somewhere else, and he is pulling you. Otherwise, *if the real you is here only, you will be always happy because a real thing cannot be unhappy.* But you are always unhappy. "Something is missing; something is lacking. This is finitude. It is no good." You are feeling that way because your real self is somewhere else. (16/141p)

58. ఇది నీ నీడయే; నిజమైన నీవు అచ్చట (పై లోకములో) కూర్చొని యున్నావు. అందువలననే నీవు ప్రతినిమిషము పైకి లాగబడు చున్నావు. యథార్థమైన నీవు మరెక్కడో ఉండి లాగుచుండుటచే నీవు అవిశ్రాంతంగా ఉంటున్నావు. యథార్థవస్తువు నిస్సంతోషంగా ఉండజాలదు; నిజమైన నీవు ఇచ్చటనే ఉండియుంటే నీవు సదా సంతోషంగా ఉండియుండెడివాడవు. కాని నీవు సదా నిస్సంతోషిగా ఉంటున్నావు. "ఏదో పోగొట్టుకొన్నాను; ఏదో వెలితి. ఇది పరిమితత్వము. ఇది మంచిది కాదు." నీవు ఆ రీతిగా భావించడానికి కారణము నీయొక్క నిజ ఆత్మ ఎక్కడో ఉన్నది.

59. Every tree has an original tree there, every river has an original river there, every person is there, but in its originality. We are all shadows of our own selves; therefore, the shadow is miserable. It wants the original of itself. They are called the archetypes of being. (16/141p)

59. ప్రతి వృక్షమునకు మూలవృక్షము అచ్చట ఉన్నది; ప్రతి నదికి మూలము అచ్చట ఉన్నది; ప్రతివ్యక్తికి మూలము అచ్చట కలదు. ఇచ్చట మనమందఱము మన స్వయం ఆత్మలకు ఛాయారూపులము; కావున ఈ ఛాయలు దుఃఖ పూరితములై ఉంటున్నవి. దాని మూలమును అది పొందగోరుచున్నది. వాటిని 'ఉపాధికి మూలరూపములు' (ఆర్కిటైప్) అని అంటాము.

60. Everybody is existing somewhere else, in eternal reality. We are now in the process of time. The time-bound individuality is a shadow cast by the eternal archetype. 'Archetype' means original. Everybody has an original and a duplicate. These are all duplicates, and the duplicate can never be happy because it is a shadow. (16/141p)

60. శాశ్వత సత్యమునందు ప్రతివారు ఎచ్చటనో ఒక చోటున బ్రతికియున్నారు. మనమిప్పుడు కాలప్రవాహములో ఉన్నాము. నిత్యమూలవస్తువుచే ఏర్పడిన నీడయే కాలపరిమితమైన వ్యక్తిత్వము. 'ఆర్కిటైప్' అనగా ఉపాధికి మూలము. ప్రతివారికి ఒక మూలము మఱియు ఒక నకలు (ప్రతిరూపము) ఉండును. ఈ ప్రతిరూపాలు ఛాయలు మాత్రమే, కావున అవి ఎన్నడును ఆనందదాయకంగా ఉండజాలవు.

61. Firstly, you want to exist. Then your existence must be recognised by others. Then it must be a comfortable life. Then it must be not for a few days, but a long, endless life. You want to defy time itself, finally. Even then, you don't want to exist like a tall tree existing for a long, long time. You must be recognised by all people everywhere, and you must control the whole world, if possible. And what is above this earth? That also you want—the sun, the moon and the stars. You want to expand your being to universal dimensions. 'Universal dimension' means defying space itself. You want to defy space and defy time. This is what you want, finally. We want perpetual existence, universal existence, and eternal existence. That means to say, we want God-existence, Brahma-sakshat kara. (17/147p)

61. మొదటగా నీకు జీవించాలని ఉంది. అప్పుడు నీ జీవనము ఎదుటివారిచే గుర్తింపబడాలి. పిమ్మట నీ జీవనము సౌకర్యవంతముగా ఉండాలి. ఇక, ఆ జీవనము కొద్ది దినములు మాత్రమే కాక చాలకాలము, జీవితాంతము వరకు ఉండాలి. చివరికి, నీవు కాలాన్ని తిరస్కరించే విధంగా ఉండాలి. అప్పుడు కూడ, ఏదో ఒక పొడవాటి చెట్టు మాదిరిగా చాలకాలము జీవించాలని కోరుకొనవు. ప్రతిచోటున ప్రజలందటిచేత నీవు గుర్తింపబడాలి, వీలైతే, నీవు యావత్ప్రపంచాన్ని నీ అదుపులో ఉంచుకొనాలి. మరియు, ఈ భూమికి పైభాగాన ఏవి ఉన్నవి? సూర్య, చంద్ర, నక్షత్రములు--అవి కూడ నీకు కావాలి. నీ ఉనికిని విశ్వపరిధులకు విస్తరించాలని కోరుకొందువు. 'విశ్వపరిధి' అంటే ప్రదేశము(స్పేస్) ను తిరస్కరించుట. నీవు ప్రదేశాన్ని, కాలాన్ని (space and time)అధిగమించ కోరుచున్నావు. అంతిమంగా నీవు కోరుకొనునదిదియే! మనము జీవమున్న సార్వత్రికమైన శాశ్వతమైన ఉనికిని కోరుకొనుచున్నాము. అంటే, మనము దైవపుటునికిని కోరుకొనుచున్నాము. అదియే! బ్రహ్మసాక్షాత్కారము.

62. 'Yoga' is a word which means thinking of yourself in the same way as you judge another, and seeing yourself in the same way as you see another, and behaving with another in the same way as you behave with yourself. This is the essence of yoga. (18/150p)

62. నీవు ఇతరులను నిర్ణయించే విధంగా నీగురించి నీవు (నిర్ణయించుటను)ఆలోచించుటను, ఇతరులను నీవు చూచే విధంగా నిన్ను నీవు చూచుకొనుటను, నీపట్ల నీవు ప్రవర్తించే విధంగా నీవు ఇతరులపట్ల ప్రవర్తించుటను-- 'యోగ' పదము యొక్క అర్థము సూచించును. ఇదియే! యోగసారము.

63. Patanjali says: *Prakriti* is another person, and *purusha* is yourself; that is all, simple. Anything other than you is *Prakriti.* When *prakriti* stands in union with *purusha*, it is liberation. When *prakriti* is opposed to *purusha*, it is creation. (18/150p)

63. పతంజలి ఇలా అంటారు: ఇతరవ్యక్తి ప్రకృతి అయితే నీకు నీవే పురుషుడవు; సరళంగా ఇంతే. నీకంటే భిన్నమైనదేదో అదే ప్రకృతి. ప్రకృతి పురుషునితో మమేకమైతే అది మోక్షము. ప్రకృతి పురుషుని వ్యతిరేకించుటయే సృష్టి.

64. An action is a vibration that you are setting up in your personality. This is a new thing I am telling you. Whenever you do something, you are creating a vibration in your whole system. This vibration has some connection with the total cosmic vibration. As we are part of the whole universe, our vibrations are somehow or other connected to the total vibration. (19/161p)

64. నీ వ్యక్తిత్వమునందొక ప్రకంపనమును కలిగించుటయే కార్యము(క్రియ). నీకు నేను తెలిపే క్రొత్తవిషయమిది. నీవేదైన పనిచేస్తుంటే నీ (దేహ) వ్యవస్థ మొత్తమునందు నీవు ఒక ప్రకంపనాన్ని కలిగించుచున్నావు. ఈ ప్రకంపనము యావద్విశ్వ ప్రకంపనముతో ఏదో ఒక విధముగా ముడిపడియుండును. యావద్విశ్వంలో మనమొక భాగమై ఉన్నందున మన ప్రకంపనములు ఏదో ఒకలాగున యావత్ ప్రకంపనముతో సంబంధ మును కలిగియుండును.

65. If this energy quantum of our body, which is the vibration, is totally opposed to the vibration of the whole universe, we may be said to be doing a bad action. God is not sitting in the heavens and wielding a rod, seeing who is doing what and hitting you on your head. It is not like that. The whole universe automatically acts and reacts instantaneously. You cannot hide anything. It is not possible. The whole universe is God only, and your vibrations punish you, and your vibrations also reward you. (19/161p)

65. మన దేహవ్యవస్థ యొక్క శక్తి మొత్తము ఒక ప్రకంపనము కాగా అది పూర్తిగా యావద్విశ్వము యొక్క ప్రకంపనమునకు వ్యతిరేకముగా ఉంటే మనమొక చెడుకార్యమును చేయుచున్నామని చెప్పవచ్చును. దేవుడొక ఇనుపచువ్వను త్రిప్పుచు ఏవరేమి చేయు చున్నారో చూచుచూ మీ తలమీద వాయించుటకు స్వర్గమునందు కూర్చొనలేదు. యావద్విశ్వపు క్రియ, ప్రతిక్రియలు స్వయంకల్పితంగా తత్క్షణమునందే సంభవించును. నీవు దేనిని దాచజాలవు; అది సాధ్యము కాదు. యావద్విశ్వమే దైవము! నీ ప్రకంపనలే నిన్ను శిక్షించుటగాని, కొనియాడుటగాని చేయును.

66. The whole life is wasted in wrong thinking in the sense that it is opposed to the fact of the evolutionary process of the universe. That vibration that you are creating by your opposition to the cosmic evolutionary process creates a kick from that evolutionary process, and that is unhappiness. *Happiness does not come from anybody or any thing. It comes from your cooperation with the cosmic process of evolution.* (19/163p)

66. విశ్వముయొక్క పరిణామక్రమమునకు వ్యతిరేకముగా నున్న చెడు ఆలోచనతో యావజ్జీవితము నిరుపయోగమగును. విశ్వపరిణామక్రమమునకు వ్యతిరేకముగా నీవు ఉత్పన్నమొనర్చిన ప్రకంపనమువలన పరిణామక్రమము నుండి నీకు ఒక 'గ్రుద్దు' (అభిఘాతము) తగులుటవలన నీకు దుఃఖము కలుగును. *సంతోషము నీకు ఎవ్వరినుండిగాని, దేనివలనగాని కలుగలేదు. ఇది విశ్వపరిణామ క్రమమునకు నీవు అందించిన సహకారము వలన కలుగును.*

67. The philosophical books are all written by people who are outside the universal process, and they cannot answer any question. Those people who uttered the words of the Upanishads, for instance, were not professors of philosophy speaking. *The Upanishads were expressions of the author's direct experience with the unity of the cosmos, so when you read those sentences, you are simply thrilled.* But if you read a textbook of a professor, you will not be as happy as that. (19/170p)

67. తత్త్వశాస్త్రగ్రంథాలన్నీ విశ్వసరళికి బాహ్యముగా నున్న వ్యక్తులచే రచింపబడుటచే అవి ఏ ప్రశ్నకు జవాబు నివ్వజాలవు. అయితే, ఉపనిషత్తులను సృజించినవారు తత్త్వ శాస్త్ర ఆచార్యులని పిలువబడేవారు కారు. *రచయిత విశ్వముతో ఏకమైనప్పుడు ప్రత్యక్షానుభవముతో బయల్వెడలినవి ఉపనిషత్తులగుట వలన అందలి వాక్యాలను చదివితే నీకు పులకింత కలుగును.* కాని ఆచార్యుడు వ్రాసిన పాఠ్యగ్రంథాన్ని చదివితే అంతగా నీకు సంతోషము కలుగదు.

68. When the doing becomes your being itself, it ceases to be action. The sun is not doing any action; his very existence is action. The solar system is trembling before him, but he does not go on giving lectures to people to do this and do that, and so on. Nor does the sun have hands and feet. When action becomes your being itself, it ceases to be action. This is the whole thing. Action and being are not two things. That is why I said *meditation and action are identical.* (19/171p)

68. కర్మ నీ ఉనికిలో భాగమైపోతే, ఆ కర్మ కర్మగా పరిగణించబడదు. సూర్యుడు ఏమియు కర్మ చేయుట లేదు; ఆయన ఉనికియే! కర్మ. సౌరవ్యవస్థ ఆయన ముందు వణుకును, కాని ఆయన జనులకు ఇది చేయండి, అది చేయండి అని ఉపన్యాసాల నివ్వడు. కాళ్ళు చేతులైనను ఆయనకు లేవు. ఎప్పుడైతే కర్మ నీ ఉనికి అవుతుందో, అది కర్మగా పరిగణించబడదు. మొత్తం విషయమంతా ఇదియే. కర్మ మఱియు ఉనికి రెండు వస్తువులు కావు. అందువలననే నేను మీకు చెప్పినాను: ధ్యానము, కర్మ సర్వసమానమని.

69. Life is a progressive process of the evolution of the human individual towards Godhead. Do you understand what I uttered? A progressive evolutionary process of the individual towards the realisation of the ultimate Godhead—that is life. So take this sentence with you as my gift. (19/173p)

69. జీవితమంటే మానవుడు దేవునివైపు కొనసాగించే క్రమబద్ధమైన పరిణామక్రమము. నేను మాట్లాడినది మీకు అర్థమైనదా? వ్యక్తి దేవుని సాక్షాత్ కృతి నొందుట కొరకై పురోగమించే పరిణామక్రమము--ఇదియే జీవితము. కావున మీతో ఈ వాక్యాన్ని నా బహుమతిగా తీసుకొని వెళ్ళండి.

70. Modern physics says there are four dimensions. For instance, there are three dimensions in a cinema hall. You see a flat surface, yet how does it look like a human being moving about, a three dimensional man? So if a flat, two-dimensional surface can look three-dimensional, what you call a three-dimensional thing is actually a four-dimensional thing. The fourth dimension is *turiya*; the three dimensions are waking, dream and sleep. (20/181p)

70. నవీన భౌతికశాస్త్రము ప్రకారము నాలుగు కొలతలు కలవు. ఉదాహరణకు, ఒక సినిమా హాలునందు మూడు కొలతలు ఉండును. అచట ఒక బల్లపరుపుగా ఉండే తలము ఉండగా త్రిమితీయముగా ఉండే వ్యక్తి కదులుచున్నట్లు ఎట్లు అగుపడుచున్నది? కావున ద్విమితీయముగా ఉండే ఒక తలము త్రిమితీయముగా గోచరమగుచున్నప్పుడు త్రిమితీయ వస్తువు నిజమునకు నాలుగు మితులు కలది అవుతుంది. నాల్గవ మితియే తురీయము; జాగ్రత్ స్వప్న సుషుప్తులు మూడు మితులు అవుతాయి.

71. *Prakriti* and *purusha* are only the three-dimensional and one-dimensional spacetime complex. Without that, creation cannot take place. Space is eternal; time is also eternal. As long as they are there, creation must take place. If they are not there, no creation takes place. So this is Sankaracharya's interesting commentary about *prakriti* and *purusha*. (20/181p)

71. ప్రకృతి మరియు పురుషులు త్రిమితీయము మరియు ఏకమితీయము; ఇది దేశకాల సంక్లిష్టము. ఇది లేకుండా సృష్టి జరుగదు. ప్రదేశము(ఆకాశము) శాశ్వతమైనది; కాలము కూడ శాశ్వతమైనది. అవి ఉన్నంతకాలము సృష్టి జరుగుచుండవలెను. అవి లేకపోతే సృష్టి జరుగదు. ఇది ప్రకృతి, పురుషులను గురించి శంకరాచార్యుల రమ్యమైన వ్యాఖ్య.

72. The heights of Western thought and the heights of Indian thought are the same thing. Hegel says the same thing—that is thesis, antithesis and synthesis. The thesis is that you are a subject, the antithesis is that he is an object, but the synthesis is that neither of you are a subject or an object. And what is the synthesis? It is a transcendent consciousness where you accept that you are neither subject nor object. Then immediately illumination takes place so that there is *moksha*. (20/183p)

72. ప్రాక్ పశ్చిమ ధార్మిక ఆలోచనలు రెండును ఉన్నతములే! హేగెల్ అంటాడు-- థీసిస్, ఆంటీ థీసిస్, సింథసిస్ అని. (సిద్ధాంతము, ప్రత్యక్ సిద్ధాంతము, సంశ్లేషణము) నీవు కర్తవని థీసిస్, అతడు కర్మ అని ఆంటీ థీసిస్ చెబుతుంటే, మీలో ఎవ్వరును కర్తగాని, కర్మగాని కారు అని చెబుతుంది సింథసిస్. అయితే, సింథసిస్ అంటే ఏమిటి? నీవు కర్తగాని, కర్మగాని కావు అని తెలిపే భావాతీత చైతన్యమది. అపుడు తత్‌క్షణంలోనే జ్ఞానప్రకాశము కలిగి మోక్షము కలుగుతుంది.

73. Bhagavan Lord Krishna says: tasya kartâram api mâm viddhyakartâram avyayam (B.G. 4.13): "Though I am doing all the work, I am not really doing all the work." Without the sun you cannot breathe, you cannot exist, you cannot digest your food. But the sun does not say, "Let me help this person tomorrow, let me see his health is okay, let me give him air to breathe, let me give him warmth." *The existence itself is action. If existence itself is action, it is karma yoga.* (20/183p)

73. శ్రీకృష్ణభగవానుడంటాడు: తస్యకర్తారమపిమాం విద్ధ్యకర్తారమవ్యయమ్ (భ.గీ. 4.13) "సర్వకర్మలను నేను చేస్తున్నప్పటికి నిజమునకు నేను చేయువాడను కాను." సూర్యుడు లేకుండా నీవు శ్వాస పీల్చలేవు, నీవు ఆహారమును జీర్ణించుకొన లేవు. కాని సూర్యుడు "నేను రేపు ఈ వ్యక్తికి సహాయపడనిమ్ము, అతని ఆరోగ్యమెట్లున్నదో చూడనిమ్ము, పీల్చుకొనుటకు అతనికి నన్ను గాలిని ఇవ్వనిమ్ము, అతనికి వేడిమిని ఇవ్వనిమ్ము" అని అనడు. సూర్యుని ఉనికియే అతడు చేయు కార్యమవుతుంది. *ఉనికియే కార్యమైతే అదియే కర్మయోగము.*

74. The Bhagavadgita uses the word 'self' in any number of connotations. Sometimes the word Atman is used for the body also. Sometimes it is used for the *prana*, sometimes for the sense organs, sometimes for the intellect. The word used in the Bhagavadgita is Atman, and in English you can call it Self. (21/190p)

74. భగవద్గీతయందు 'ఆత్మ' యనెడి పదము నానార్థములలో ఉపయోగించబడినది. కొన్నిచోట్ల ఆత్మ అనగా ధేహమనే అర్థమునందు వాడబడినది. కొన్నిచోట్ల ప్రాణమని, మరికొన్ని చోట్ల జ్ఞానేంద్రియములని, ఇంకా మరొకసారి బుద్ధి యను అర్థములోను వాడబడినది. భగవద్గీతయందలి 'ఆత్మ' ను ఆంగ్లభాషలో 'సెల్ఫ్' అని పిలుచుదురు.

75. The whole difference between spiritual perception and ordinary perception: If you cast your eyes around and see the Atman everywhere, it is spiritual perception. But if you cast your eyes everywhere and see only objects of attraction and repulsion, then that is the perception of bondage. So your vision determines your interpretation of things and the consequence that follows from it. (21/190p)

75. ఆధ్యాత్మిక దృష్టికి, సామాన్య దృష్టికి గల భేదము: నీ చూపుతో చుట్టూ పరికించి, ప్రతిచోట ఆత్మను గాంచితే అది ఆధ్మాత్మిక దృష్టి. కాని నీ చూపుతో చుట్టూ పరికించి, ఆకర్షణ–వికర్షణలకు గురిచేయు వస్తువులను మాత్రమే గాంచితే, అప్పుడా దృష్టి బంధము నొసంగునది. కావున నీ దృష్టి వస్తువులను అభివర్ణించుట, మరియు దానినుండి లభించే ఫలితమును నిర్ణయించుట చేయును.

76. A Guru is a vibrating awareness, so when he thinks, what is called *shaktipata* takes place. *Shaktipata* means the descent of power; the descent of divine power is called *shaktipata*. Even if the Guru merely looks at you, the energy of the Guru will enter into you. He can speak to you, and the energy will enter into you, but he need not speak or look at you; *he can simply think you and there will be shaktipata.* (21/191p)

76. గురువు ఒక ప్రకంపన చైతన్యము; కావున అతడు తలపోస్తే శక్తిపాతము జరుగును. శక్తిపాతమంటే శక్తి అవరణము; అది దివ్యశక్తి క్రిందికి దిగుట. గురువు కేవలము చూపులను నీమీద ప్రసరింపజేస్తే గురువు శక్తి నీలో ప్రవేశించును. గురువుతో మాట్లాడితే శక్తి నీలో ప్రవేశించును. నిన్ను చూచుటగాని, నీతో మాట్లాడుట గాని చేయకుండా నిన్ను *గురించి ఆలోచించినను శక్తిపాతము సంభవించును.*

77. All the rungs of the ladder of evolution are inside you. That is why it is a frightening thing to understand. You can deal with the sun and the moon and the stars and the satellites and the rockets; you can understand all of them, but you cannot know yourself. The nearer you come to yourself, the more frightening it becomes. You can manage everything outside and face somebody else, but you cannot face your own self. (21/193p)

77. వికాసమనెడి నిచ్చెన మెట్లన్నియు నీ లోపలనే ఉన్నవి. అందువలన దానిని అర్థం చేసికొనుట ఒక భయానక విషయము. నీవు సూర్యుని, చంద్రుని, తారలను, ఉపగ్రహాలను, రాకెట్లను అర్థం చేసికొనగలవు, కాని నిన్ను నీవు అర్థం చేసికొనజాలవు. నీకు నీవెంతగా దగ్గరవుతుంటే అది అంత భయానకమవుతుంది. బాహ్యవస్తువులను నీవు నియంత్రించగలవు, కాని నీవు నీ స్వయం ఆత్మను ఎదుర్కొనజాలకున్నావు.

78. Realising it does not mean understanding it. Realising it means becoming *it*. You become the Universal Being. You become God Himself. And if you become God, what will you do? It is unthinkable. There is no telephone necessary at that time. All needs will vanish in one minute. All your needs will be fulfilled simultaneously so that they will not be there at all afterwards. (21/194p)

78. అనుభూతినొందుట అంటే అర్థం చేసికొనుట అని అర్థము కాదు. అనుభూతి నొందుట అంటే అట్టిదానిగా మారడం. నీవు విశ్వపురుషునిగా మారుదువు. నీవు సాక్షాత్తు దేవునిగా మారుదువు. నీవు దేవునిగా మారితే నీవేమి చేయుదువు; అది ఆలోచనకు అందనిది. ఆ సమయమున నీకు టెలిఫోన్ అవసరముండదు. అన్ని అవసరాలు ఒక్క నిమిషంలో నశించును. నీ అవసరాలన్ని అప్పటికప్పుడే నెరవేరుతూ, అటుపిమ్మట కూడ వాటి అవసరముండదు.

79. The smaller we are, the larger is the wealth and property that we require. The larger we are, the fewer are the things that we need from the outside world. It is the poverty of one's own self that makes one feel that we want more and more things from outside. But *if we are inwardly rich, the outer wealth looks like a tinsel, like a straw.* (21/194p)

79. మనమెంత చిన్నగా ఉంటే మనకు అవసరమయ్యే ధనము, సంపద అంత అధికముగా ఉండును. మనమెంత పెద్దగా ఉంటే మనకు అవసరమయ్యే బాహ్యవస్తు సముదాయమంత తక్కువగా ఉండును. స్వీయఆత్మకు ఉండే పేదరికము మనలను బాహ్యవస్తువులను మరింతగా కోరుకొనునట్లు చేయును. కాని మనము *ఆంతరంగికంగా ధనవంతులమై ఉంటే, బాహ్యసంపద అంతయు కాకి బంగారము వలెను, ఒక చిన్న గడ్డిపరకవలెను తోచును.*

80. If everything goes away from you, nobody wants you, nobody wants to even look at you, everybody condemns you, and still you feel inside you that are a great person, that you have got some importance in you, that is the wealth. There are people who are intrinsically great. For example, an elephant is great not because people are praising it. It is what it is. Like that, you have a confidence in yourself. That confidence gives strength. (21/195p)

80. సమస్తమును నీవు పోగొట్టుకొంటే నిన్నెవరు కోరరు, నీవైపు కనీసం చూడాలని అనుకోరు, అందరు నిన్ను తిరస్కరించుదురు; అయినను, నీవు నిన్నొక గొప్పవ్యక్తివని లోలోపల భావిస్తూ నీకు ఒక ప్రాముఖ్యత ఉన్నదని నీవు తలపోస్తుంటే, అదియే! నీకు సంపద. అంతర్గతంగా గొప్పగా ఉండే వారు కలరు. ఉదాహరణకు, జనులు పొగడుటవలన ఏనుగు గొప్పది కాదు. అది ఉండిన విధంగానే అది ఉంటున్నది. అదే విధముగా, నీమీద నీకు నమ్మకం ఉండాలి. ఆ నమ్మకమే నీకు బలము.

81. The thought is harmonious with cosmic existence, and the *prana* cannot suddenly adjust itself to be in harmony with cosmic existence. It has been always doing service to the body in an individualised fashion, and now you are telling it to unite itself with the cosmic circumstance. It cannot accommodate itself. That is why in deep concentration there is a tremor and a shake-up of the body. If that takes place, it means you have really concentrated properly. (21/196p)

81. ధారణ సమయములో ఆలోచన విశ్వపుటునికితో సామరస్యముతో ఉండును; (అంతవరకు దేహపుటునికితో సామరస్యతతో ఉన్న) ప్రాణము తనకు తాను సర్దుబాటు చేసికొని అకస్మాత్తుగా విశ్వపుటునికితో సర్దుబాటు కాలేదు. అది (ప్రాణము) ఇంతవరకు తన వ్యక్తిగతధోరణిలో దేహానికి సేవ చేయుచుండగా, ఇప్పుడు నీవు విశ్వపుపరిధి లోనికి దానిని రమ్మని చెప్పుచున్నావు. దానికి అది (ప్రాణము) సర్దుబాటు కాలేదు. అందువలన లోతైన ధారణలో దేహము ఒక కుదుపు లేక వణుకుకు గురియగును. అది జరిగితే, నీవు నిజముగా సరిగా ధారణ చేసితివని అర్థము.

82. God-consciousness is total inclusiveness, and space is total exclusiveness. It is the opposite of God. You see everything scattered out in distant places. Everything is far away from another thing; that is space. *If everything is connected to everything, that is God-consciousness. If nothing is connected to anything, that is space- consciousness.* This is what has happened. This is the reason why many religions say God created the world out of nothing. (22/203p)

82. దైవచైతన్యము సర్వమును తనలో కలుపు కొనియుండునట్టిది కాగా, ప్రదేశము/ఆకాశము (స్పేస్) అన్నింటినీ తనకు బాహ్యముగా ఉంచునట్టిది. ఇది దైవమునకు విరుద్ధము. దూరపు ప్రదేశాలను మీరు చూస్తుంటే ప్రతి వస్తువు చెల్లాచెదురుగా కనిపించును. ప్రతి వస్తువు ఇతర వస్తువు నుండి దూరముగా ఉండును– అదియే! ప్రదేశము/ఆకాశము (స్పేస్). ప్రతి వస్తువు ప్రతివస్తువుతో *కలయికతో ఉంటే అదియే! దైవచైతన్యము. ఏ వస్తువు ఏ అన్య వస్తువుతోను కలిసి లేకపోతే అది ప్రదేశ–చైతన్యము.* జరిగినది ఇదియే. ఈ కారణము చేతనే దేవుడు ప్రపంచాన్ని దేనిచేతను సృష్టించలేదని చాల మతాలు చెప్పును.

83. The food is always outside you. It is capable of nourishing the physical body, the *prana*, the *indriyas*, the *manas*, the *buddhi*, etc., but it cannot satisfy the Self. The Self cannot be satisfied with anything that is thrust into it from outside. The Self is itself, so another thing thrust into itself cannot satisfy it. Thus, with any amount of eating, you will still be unhappy. (22/204p)

83. ఆహారము ఎల్లప్పుడు నీకు బాహ్యముగా ఉంటున్నది. అది భౌతికదేహాన్ని, ప్రాణాన్ని, ఇంద్రియాలను, మనస్సును, బుద్ధిని పోషించే శక్తిని కలిగియున్నది; కాని అది ఆత్మను తృప్తి పరచజాలకున్నది. బాహ్యమునుండి చొప్పించే దేనిచేతను ఆత్మ తృప్తి చెందజాలదు. ఆత్మ అంటే దానికదే, కావున దానిలోనికి చొప్పించే ఇతరవస్తువులచే అది తృప్తినొందదు. అందువలన, ఎంత ఆహారాన్ని తిన్నను నీవు ఇంకా నిస్సంతోషముగానే ఉందువు.

84. Everything is outside; there is nothing inside us. This is what space is telling us. And time is telling us, "Fellow, I will destroy you one day." The fear of death comes. *The sense of limitation and helplessness is due to space operating in a distracting manner, and the fear of destruction and death is due to the time process.* Time is the all devouring destroyer. (22/205p)

84. ప్రతీది బాహ్యముగా ఉన్నది; మన లోపల ఉండేది ఏదీ లేదు. ప్రదేశము/ఆకాశము తెల్పునదిదియే. ఇక, కాలము మనతో చెప్పును: " మానవా, ఒకానొక రోజున నేను నిన్ను నాశమొనర్చుదును". చావు భయము పుట్టు కొచ్చును. పరిమిత బుద్ధి విశేషము మరియు నిస్సహాయత అనేవి ప్రదేశము పరధ్యానంగా పనిచేయుటయే కారణము; కాగా, నాశము నొందుదు *మనెడి భయము, మరణము అనేవి కాలము కారణమున జరుగును.* కాలము సర్వమును మ్రింగివేయు వినాశకారి.

85. The Yoga Shastra is the art of defying the segregating act of space, and the death instinct of time. Yoga is union. You cannot unite yourself with anything as long as space is there. One sand particle cannot get identified with another sand particle. They are all isolated. One leaf on a tree is not like another leaf. Everything is separate. How will you overcome the segregating function of space? *When spatial distance is overcome, time will also go.* They go together. When one goes, the other goes. (22/205p)

85. (వస్తువులను) వేర్వేరుగా ఉంచే ప్రదేశ లక్షణాన్ని, మరణ భావనను కల్పించే కాలాన్ని– ధిక్కరించే కళయే యోగశాస్త్రము. యోగమనగా కలయిక. ప్రదేశమున్నంత వరకు నీవు దేనితోను ఏకము కాలేవు. ఒక ఇసుక రేణువుతో సమానముగా నున్న మరొక ఇసుక రేణువును గుర్తించ జాలము. అవి అన్నియు విడివిడిగా ఉండును. చెట్టుకున్న ఒక ఆకును పోలి మరియొకటి ఉండదు. ప్రతిది వేర్వేరుగా ఉండును.ప్రదేశము యొక్క ఈ వేర్పాటు లక్షణాన్ని అధిగమించుట ఎట్లు? *ప్రదేశ దూరాన్ని అధిగమిస్తే కాలప్రభావము కూడ తొలగి పోవును.* అవి కలిసి నడచును. ఒకటి పోతే, రెండవది తొలగి పోవును.

86. How will you defy space? *The seer and the seen are connected by a process of seeing, which is consciousness.* I am here, and I am there which looks like a seen object, and I am also there between the two of us where I am supposed to not be. The process of seeing is also myself. *Pramat, pramana* and *prameya*: subject, object and relation. Bring them together. Club two things into one thing. (22/206p)

86. నీవు ప్రదేశమును ఎట్లు ధిక్కరించవచ్చును? *ద్రష్ట మఱియు దృశ్యములు చూచుట(దృక్కు) అనే ప్రక్రియద్వారా ముడిపడియున్నవి; ఈ ప్రక్రియయే* చైతన్యము. నేను ఇచ్చట ఉన్నాను, మరియు నేను అచ్చట ఉన్నాను–ఇపుడు నేను చూడబడుతున్న వస్తువును; మరియు మా ఇద్దరి మధ్య కూడ ఉండకూడని విధంగా నేను ఉన్నాను. చూడబడే ప్రక్రియ కూడ నేనే. ప్రమాత, ప్రమాణ, ప్రమేయ– కర్త, కర్మ మరియు సంబంధము. వాటిని ఒకచోటికి చేర్చుము. రెండు వస్తువులను ఒక వస్తువుగా కలుపుము.

87. Desire is a self-defeating process. The mind that desires is a coward, not a hero. Only a coward asks for more and more of things. It is implied in this process that whatever the mind wants is somewhere away from itself. If the thing that the mind wants is inside the mind itself, there is no point in the mind wanting anything. (23/217p)

87. కోరిక అనేది నిన్ను నీవు పరాజితునొనర్చుకొనే విధానము. కోరికను కోరే మనస్సు పిరికిది, అది వీరుడు కాదు. పిరికివాడే అనేకానేక వస్తువులను కోరును. ఈ ప్రక్రియ ద్వారా సూచింపబడేది ఏమనగా మనస్సు దేనినైన కోరుతున్నట్లయితే అది దాని(స్థానము)నుండి ఎక్కడికో దూరముగా పోవును. మనస్సు కోరే వస్తువు మనస్సునందే ఉంటే మనస్సు దేనినైనను కోరడమనేది తలెత్తదు.

88. There are six schools of philosophy in India: Nyaya, Vaisheshika, Sankhya, Yoga, Mimamsa and Vedanta. In the West we have great philosophers such as Plato, Kant, Hegel, and so on. Plato said that desire arises in the mind because the desiring individual is a shadow of its own original, which is in heaven. *You are not satisfied with anything because your original is in heaven. He calls it the archetype, the original.* This person sitting here is a shadow of the real person who is in heaven.(23/218p)

88. భారతదేశంలో న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంస, వేదాంత అనే షడ్దర్శనములు కలవు. పాశ్చాత్యదేశాలలో ప్లాటో, కెంట్, హేగెల్ మొదలగు తత్త్వవేత్తలు కలరు. ప్లాటో ప్రకారము కోరిక మనస్సులో తలెత్తుటకు కారణము కోరునట్టి వ్యక్తి స్వర్గమునందున్న తన మూలమునకు ఒక ఛాయమాత్రుడగుటయే. *నీ మూలము స్వర్గమునందున్న కారణమున నీవు దేనితోను సంతృప్తి నొందజాలకున్నావు. ప్లాటో దానిని మూలము (ఆర్చ్‌టైప్) అని పిలిచెను.* ఇక్కడ కూర్చొనియున్న వ్యక్తి ఒక ఛాయ కాగా, దాని నిజమైన వ్యక్తి స్వర్గమునందుండును.

89. *What is limited is called phenomena and what is unlimited is called noumena.* Kant's point is that noumenon cannot be known because the knowing process is limited to phenomenon. How did he come to know that there is a thing called noumena when he has already said that every knowledge is within phenomena only? The idea that there is a thing called a noumenon cannot arise in the mind which is limited to phenomena. (23/219p)

89. *పరిమితమైనది దృశ్యజగత్తు (phenomenon); అపరిమితమైనది దైవజగత్తు (noumenon).* కెంట్ అభిప్రాయము ప్రకారము దైవజగత్తు తెలియబడదు; ఎందుచేతననగా తెలుసుకొనెడి విధానము దృశ్యజగత్తుతో ముడిపడియున్నది. ప్రతి జ్ఞానము దృశ్యజగత్తు పరిధిలోనే ఉంటుందని అతడు పూర్వమే చెప్పియుండగా, దైవజగత్తనేది ఒకటి ఉంటుందని అతనికి ఎట్లు తెలియవచ్చినది? మనస్సు దృశ్యజగత్తుకు పరిమితమైనదైనందువలన దైవజగత్తు అనేది ఒకటుందనే భావన తలెత్తజాలదు.

90. "I am a total individual. There is nobody outside me. Alone in the whole universe I am. I am a cosmic being. There is no question of desiring anything. Who will desire anything? I am alone there. How can I desire myself ? So desire has no meaning." All desires fly away with this kind of meditation. (23/205p)

90. "నేను పరిపూర్ణ వ్యక్తిని. నాకు బాహ్యముగా ఎవ్వరును లేరు. యావత్ విశ్వంలో నేను ఒంటరిగా ఉన్నాను. నేను విశ్వపురుషుడను. దేనినైన కోరడమనెడి ప్రశ్న తలెత్తదు. దేనినైన కోరునదెవరు? నేను ఒంటరిగా ఉన్నాను. నేను నన్నే ఎలాగున కోరగలను? కావున కోరిక అనేదానికి అర్థము లేదు." ఈ విధమైన ధ్యానము వలన కోరికలన్నియు పటాపంచలగును.

91. *You become that which you are thinking in the mind.* You will never be satisfied under any circumstance unless you become that which you want. This is the whole story of samadhi. You can become anything, anything at all. There is nothing which you cannot become, because originally you were everything. Once upon a time you were everything, and now again you have to be that. (24/222p)

91. *నీవు మనస్సునందు దేనిని ఆలోచిస్తున్నావో నీవు అదే అగుదువు.* నీవు కోరుదానిగా నీవు అయ్యేంతవరకు పరిస్థితులెట్లున్నా సరే నీవు సంతృప్తినొందజాలవు. ఇది సమాధి మొత్తం కథ. నీవు దేనినిగానైనను కావచ్చును. నీవు కాలేనిది ఏదియును లేదు, ఎందుచేతననగా వస్తుతః నీవు సర్వస్వము. ఒకానొక కాలములో నీవు సర్వస్వము, మరి ఇప్పుడు నీవు మరల అది కాగోరుతున్నావు.

92. Meditation is nothing but attention. The moving from one thing to another thing is not permitted in meditation. If you persist in paying attention to one thing only, which is the essence of meditation, for some time you will not feel anything. The mind resents the thought of the presence of something which is beyond its comprehension, and spiritual meditation is just that. *Spiritual meditation is the attempt of the consciousness to centralise itself in something which is beyond itself.* Anything that is beyond you is a step in the direction of spirituality. Religion is the asking for what is beyond you. If the mind feels it is deeply concerned with something above itself, the body also cooperates with this thought and looks up, as if that which is above is in the skies. We say God is in heaven, high heaven. This is a physical gesture exhibited by the body in collaboration with the mental effort to conceive what is beyond itself, which is the God of religion. (24/228p)

92. ధ్యానము అంటే శ్రద్ధ తప్ప ఏమీ కాదు. ఒక వస్తువునుండి మరియొక వస్తువుకు కదులుట ధ్యానమునందు ఒప్పదు. ధ్యానమునకు ముఖ్యమైన ఒకే వస్తువుమీద మాత్రమే శ్రద్ధను వహిస్తే, కొంతకాలము వరకు నీ కేమియు కాదు. తన స్థాయికి అంతుపట్టని ఒక ఆలోచన ప్రత్యక్షమ య్యేటప్పటికి మనస్సు కినుక వహించును; ఆధ్యాత్మిక ధ్యానమంటే అదియే! చైతన్యమును అధిగమించిన ఒక దానిమీద చైతన్యమును కేంద్రీకరించుటకు చేయు ప్రయత్నమే ఆధ్యాత్మిక ధ్యానము. ఏదైనా నీకంటే పైస్థాయిలో ఉన్నది ఉంటే అది ఆధ్యాత్మిక దిశలో ముందంజలో ఉన్నదని అర్థము. నీకంటే పైస్థాయిలో ఉన్నదానిని కోరునట్టిదే మతము. మనస్సు తనకు అందని దానిని గురించి లోతుగా భావిస్తుంటే ఈ ఆలోచనతో దేహము కూడ సహకరించుచు, మనస్సుకు అందనిది పైనున్న ఆకాశములో ఉన్నదా అన్నటుల తలను ఎత్తి పైకి చూచును. మనము దేవుడు పై లోకాలలో స్వర్గమునందు ఉన్నాడని చెప్పుచున్నాము. మనస్సు దానికి అందని విషయమునకై చేయు మానసిక పరిశ్రమకు చేయూత నిస్తూ దేహముచేయు భౌతికభంగిమయే అది; అదియే మతపరంగా దైవము అవుతుంది.

93. When Lord Krishna showed the *Vishvarupa*, the whole cosmos started jetting forth from his personality. You will be wondering how it is possible. It is possible because there was no Lord Krishna at that time. The consciousness that was animating the personality of Lord Krishna entered the whole cosmos and projected itself in outer space before other people, and that became the *Vishvarupa*. *Everyone who is born in this world has the capacity of the whole world.* (24/233p)

93. శ్రీకృష్ణభగవానుడు విశ్వరూపాన్ని ప్రదర్శించినప్పుడు యావత్ విశ్వము ఆయన వ్యక్తిత్వం నుండి దూసుకొని వచ్చినది. అది ఎట్లు సాధ్యపడుతుందని నీకు ఆశ్చర్యము కలుగుతుంది. ఆ సమయములో భగవాన్ శ్రీకృష్ణుడు లేనందువలన అది సాధ్యపడినది. భగవాన్ శ్రీకృష్ణుని వ్యక్తిత్వమునందు వర్తిల్లిన చైతన్యము యావత్ విశ్వమునందు ప్రవేశించి, బాహ్యమునందు ఇతర వ్యక్తుల ముందు విస్తరించి, విశ్వరూపమయినది. ఈ *ప్రపంచమునందు జన్మించిన ప్రతివానికిని యావత్ప్రపంచాని కున్నంత సామర్థ్యముండును.*

94. It is thought that a brick pillar cannot contain God inside it, but Narasimha came out from a brick pillar. God is present in mud also, in baked brick. He can burst forth from an atom. That is the significance of *sarvantaryami*, omnipresence. All this can have some meaning and be appreciated only if you carry on meditation every day. You must think only this. You should not say you have no time. This excuse has no meaning because thought does not require time. (24/238p)

94. ఇటుక స్తంభమునందు దేవుడుండడని తలపోయుట జరిగినది, కాని నరసింహస్వామి ఒక ఇటుక స్తంభమునుండి బయల్వెడలెను. మట్టితో తయారుచేసిన కాల్చిన ఇటుకలో కూడ దేవుడు ఉండెను. ఒక పరమాణువు నుండి ఆయన దూసుకొనిరాగలడు. సర్వాంతర్యామి అంటే అర్థము అదియే! నీవు నిత్యము ధ్యానమును కొనసాగిస్తుంటే దీనియందు అర్థమున్నదని సమర్థించుదువు. దీనిని మాత్రమే నీవు చింతించుచుండవలెను. సమయము లేదని నీవు అనరాదు. ఆలోచనకు సమయము అవసరముండదు, కావున అట్టి క్షమార్పణకు అర్థముండదు.

95. God is in our hearts, but the devil is also there, side by side. What we call Dr. Jekyll and Mr. Hyde are both inside. *Man is supposed to be a crossing point of God and brute*, so it is possible for us to behave like brutes if the time for it comes, but we can also behave like gods if the time for it comes. The fortunes of a person, the joys of a person, the sorrows of a person and the death of a person are all born together from the womb itself. (25/245p)

95. మన హృదయాలలో దేవుడున్నాడు, కాని అక్కడ ప్రక్కనే దయ్యము కూడ ఉన్నది. డా. జెకెల్ మరియు మిస్టర్ హైడ్ (Dr. Jekyll and Mr. Hyde) ఇరువురును లోపల ఉన్నారు. *దైవానికి దయ్యానికి మధ్య దారిలో ఉన్నవాడు మనిషని భావించనగును;* కావున, సమయాను కూలముగా మనము దయ్యము వలెను, లేక దేవుని వలెను ప్రవర్తించుటకు వీలగుచున్నది. ఒక వ్యక్తియొక్క అదృష్టముగాని, సంతోషముగాని, దుఃఖముగాని, మరణముగాని ఇవి అన్ని తల్లి గర్భము నుండి కలిసి పురుడుపోసుకొన్నట్టివి.

96. A person who thinks “If it is not my work, why should I do it at all?” is a fool of the first water. Such a person knows nothing of nature, nothing of the world, and nothing of himself. It is a most uncultured attitude because each one belongs to another, in a different sense. I belong to myself in one sense, but I also belong to another in a different sense. Because we have descended from a larger organisation of divine elements at the time of creation, the participation of each individual unit in the fulfilment of a larger organisation of divinities persists even now. (25/248)

96. “ఈ పని నాది కాదు, అసలు నేనెందుకు చేయాలి?” అని భావించేవాడు మొదటి తరగతి మూర్ఖుడు. అట్టి వ్యక్తి ప్రకృతిని గూర్చి, ప్రపంచాన్ని గూర్చి, తనను గూర్చి ఏమియు తెలియనివాడు. అది పూర్తిగా అనాగరిక ప్రవృత్తి; కారణమేమిటంటే వేరే అర్థములో ప్రతివాడు ప్రతి ఇతర వ్యక్తికి చెందినవాడు. ఒక అర్థములో నేను నాకు చెందినవాడను, కాని వేరే అర్థములో నేను పరాయివానికి కూడ చెందినవాడను. సృష్టి ప్రారంభములో మనము దివ్యమైన మూలకణముల వ్యవస్థ నుండి దిగివచ్చుట వలన ప్రతి వ్యక్తిత్వ ప్రమాణము యొక్క చేయూత దివ్యమైన పెద్ద వ్యవస్థ నిర్వహణ యందు ఇప్పుడు కూడ ద్యోతకమగుచుండును.

97. According to Ramanuja, the soul does not merge with God. It enjoys the glory of God. He gives an example. Our body is made up of so many cells. Can you say the cells themselves are you, or are you different from the cells? If the cells are not there, your body will not be there. But are you yourself the cells? Now, when you say “I have come from my room and am sitting here”, who is this ‘I’? Is it a bundle of cells that is speaking? So the body, consisting of cells, is to be distinguished from that which embodies the cells. Ramanuja concludes that all the world, all individuals, are like cells in the body of God. You cannot distinguish between yourself and the cells out of which your body is made, yet you are not the cells. So is the case with the individuals attaining God. They are inseparable from Narayana, Vishnu, God Almighty, but they are not themselves Narayana. So there is a distinction. Ramanuja’s doctrine is that the relation between God and the world is a soul-

body relation, but Acharya Sankara does not agree with this. His point is that you should not bring the word 'relation' at all, because relation means accepting the existence of two different things. If there are two different things, they cannot become one. If the two cannot become one, duality will persist. If duality persists, there will be no universal experience. Therefore, Sankara contends that Ramanuja is not right. (26/ 251p)

97. రామానుజాచార్యుల (విశిష్టాద్వైత) సిద్ధాంతము ప్రకారము జీవాత్మ దేవునియందు విలీనము కాదు. అది దేవుని వైభవాన్ని అనుభవించును. ఆయన ఒక ఉదాహరణ ఇచ్చినారు. మన దేహము అనేక కణములచే తయారైనది. ఆ కణములే నీవని చెప్పగలవా, లేదా, కణముల కంటే నీవు భిన్నమైనవాడవని చెప్పగలవా? "నేను నా గదినుండి బయటకు వచ్చి ఇచ్చట కూర్చొన్నాను" అని ఇప్పుడు అంటే, ఈ 'నేను' ఎవరు? మాట్లాడుతున్నది కణముల కట్టయా? కావున 'దేహము'ను కణములను కలిగియున్నదానినుండి ప్రత్యేకించి చూడవలయును. ప్రపంచమంతయు,

అందరు వ్యక్తులు దేవుని దేహమునందు కణముల వంటివారు అని రామానుజులు ముగించినారు. నిన్ను, నీవు తయారైన దేహపు కణములనుండి వేరుపరచ జాలవు; అయితే, నీవు కణములు కావు. దైవాన్ని పొందిన వ్యక్తుల విషయమున్నూ అంతే. వారు నారాయణుడు, విష్ణువు, సర్వశక్తిమయుడైన పరమాత్మ నుండి వేరు కాదు, కాని వారు వారుగా నారాయణుడు కాదు. కావున భేదమున్నది.

రామానుజుల ప్రకారం దేవునికి, ప్రపంచానికి మధ్యనున్న సంబంధము ఆత్మకు, దేహానికి ఉన్న సంబంధము వంటిది; కాని ఆచార్య శంకరులు దీనితో ఏకీభవించరు. ఆయన ప్రకారము 'సంబంధము' అనే పదాన్ని ఎంతమాత్రము తీసికొనిరాకూడదు. ఎందుచేతననగా సంబంధము అని అన్నప్పుడు రెండు వేర్వేరు వస్తువుల ఉనికి ఉన్నట్లేయగునని ఒప్పుకోవడమే! రెండు వేర్వేరు వస్తువులు ఉంటే అవి ఒక్కటి కాలేవు. అవి రెండును ఒక్కటి కాలేనప్పుడు ద్వంద్వముండును. ద్వంద్వము న్నప్పుడు విశ్వానుభవము కలుగదు. కావున శంకరులు రామానుజులతో వారిది సరికాదని వారి సిద్ధాంతముతో విభేదించుచున్నారు.

98. According to Sankara, the God described in the Brahma Sutra is the creator God, not the absolute God, and this position that he takes is opposed to every other acharya's position. Ramanuja, Madhva, Nimbarka, Vallava, Chaitanya Mahaprabhu, Shakta, Saiva philosophers—everybody has one uniform view, against all of which, Sankara stands.

The whole difficulty is in their definition of Brahman. The Brahma Sutra could have said God is Existence-Consciousness-Bliss, Sat-Chit-Ananda. What is the harm in giving the description as Pure Being, Pure Consciousness, Pure Freedom? Instead of that, why did the Brahma Sutra say God creates, preserves, destroys? This is the original creator God. The Creator is called Brahma, living in Brahmaloka. So according to this, liberation will simply mean going to Brahmaloka, having cosmic consciousness, but not becoming Brahma himself. (26/253p)

98. శంకరుల ప్రకారం బ్రహ్మసూత్రాలలో వివరించిన దేవుడు సృష్టికర్తయే గాని, పరమాత్మ కాదు; ఈ అభిప్రాయము ఇతర ఆచార్యులయిన రామానుజులు, మధ్వ, నింబార్క, వల్లభ, చైతన్య మహాప్రభు, శాక్త, శైవ తత్త్వవేతల ఏకైక అభిప్రాయమునకు విరుద్ధముగా ఉండగా, అందరికి వ్యతిరేకముగా శంకరులు నిలబడిరి.

చిక్కు అంతయు వారిచ్చిన బ్రహ్మము యొక్క నిర్వచనము నందిమిడియున్నది. బ్రహ్మసూత్రాలు దేవుని సత్–చిత్–ఆనందరూపునిగా చెప్పియుండవలసినది. పూర్ణ సత్తాగాను, పూర్ణచైతన్యముగాను, పూర్ణస్వేచ్ఛా పరుని గాను వివరిస్తే నష్టమేముండెడిది? దానికి బదులుగా దేవుడు సృష్టి స్థితి లయకారుడని బ్రహ్మసూత్రాలు ప్రవచించనేల? అతడు సృష్టికి మూలమగు దేవుడు. సృష్టికర్త బ్రహ్మలోకమునందుండే బ్రహ్మము. దీని ప్రకారము మోక్షమంటే విశ్వచైతన్యముతో బ్రహ్మ లోకమునకు చేరుటయే, కాని తానే బ్రహ్మమగుట కాదు.

99. We should not imagine that God will come merely because we want Him. The truth is, we do not wholly want Him. There is no mistake on the part of God. God is a whole being, but we are not whole beings. A fraction of a being, which is human nature, is asking the whole being, which is God, to come immediately. It is not anybody's mistake. It is an erroneous notion of one's own self by the seeker of God. (27/260p)

99. కేవలము మనము కోరినంతనే దేవుడేతెంచునని మనము భావించరాదు. యథార్థమేమిటంటే మనము ఆయనను పరిపూర్ణముగా కోరుట లేదు. దేవుని వైపు తప్పు లేదు. దేవుడు పరిపూర్ణుడు కాగా మనము పరిపూర్ణులము కాము. వ్యక్తిలోని మానవ స్వభావముగల ఒక భాగము పరిపూర్ణుడయిన దేవుని తత్క్షణముననే రమ్మని అడుగుచున్నది. అది ఎవ్వరి తప్పిదమున్ను కాదు. అది దైవాన్వేషకుని వలన స్వకీయ ఆత్మ కున్నట్టి తప్పుడు భ్రమ.

100. Renunciation does not mean absenting yourself from the location of something which you think you have abandoned. Renunciation is the abandonment of the wrong idea that things are outside you. The moment you are able to convince yourself that nothing in the world is really outside you, you have automatically renounced everything, because you can renounce a thing only if there is something outside you. You don't renounce your own self. This one trick works very well. There will be no problem afterwards. If the mind that is hankering for things finds that a thing that it wants is impinging upon it every moment and nothing is external to its want, this craving for another thing—the word 'another' should be underlined—ceases immediately because that which you want is not another thing. It is a thing as near to you as your own self. (28/280p)

100. పరిత్యాగము అంటే నీవు తిరస్కరించిన వస్తుప్రదేశము నుండి నీవు గైరుహాజరగుటయని అర్థము కాదు. పరిత్యాగమంటే వస్తువులు నీకు బాహ్యముగా ఉన్న వనెడి తప్పుడు భావనను వదలుకొనుటయే! నీకు బాహ్యముగా ప్రపంచములోని ఏ వస్తువు లేదని నిన్ను నీవు నమ్మబలుకు కొనగలిగిన క్షణము నందు నీవు స్వయంగా ప్రతిదానిని త్యజించినవాడవగుదువు; ఎందుచేతననగా నీకు బాహ్యమునందు ఏదైనను వస్తువుంటే కదా దానిని నీవు పరిత్యజించాలి. నీవు నీ స్వయం ఆత్మను త్యజించ లేదు. ఈ ఒక్క ప్రయత్నము చాల బాగుగా పనిచేయును. అటుపిమ్మట ఏ సమస్య ఉండదు. వస్తువుల పట్ల ఉవ్విళ్ళూరే మనస్సుకు తాను వాంఛించే వస్తువు ప్రతి క్షణము తన్ను తాకుచున్నదని, దాని వాంఛకు బాహ్యమునందేదియు లేదని తెలిసి కొనాలి. ఇతర వస్తువు కొరకు కోరిక తత్‌క్షణమునందే నశించును, ఎందు చేతననగా నీవు వాంఛించే వస్తువు **ఇతర** వస్తువేదీ కాదు, అది నీ స్వయం ఆత్మకు వలె నీకు సన్నిహితముగా ఉన్నట్టిది. ఇచ్చట **ఇతర** అనే పదమును ఒత్తి పలకాలి.

101. Liberation is not tomorrow. To the extent of the intensity that shook up the dream, causing waking, to the same extent is the time it takes for liberation. There must be a shaking up in your relationship with the whole creation in the same way as when you woke up from dream there was a sudden shakeup of mental activity that kicked you up. A tiger might have pounced on you in dream, and you woke up. How could waking, which is real, be effected by a tiger, which is unreal? Can the real be created by the unreal? Therefore, they say the Guru is like a tiger. The tiger is not there, but he will pounce on you in such a way that this dream will vanish completely. (29/293p)

101. ముక్తి రేపడిది కాదు. స్వప్నం నుండి మెలకువ పొందటానికి ఎంతసేపయితే స్వప్న తీవ్రత స్వప్నమును కుదుపునో, అంతే సమయము ముక్తి నొందుటకు పట్టును. స్వప్నమునుండి నీవు మెలకువ నొందు విధముగా యావత్ సృష్టితో నీ సంబంధము నందు ఒక గట్టి కుదుపు కలిగి మానసిక స్థితి ఉత్తేజము నొందవలెను. స్వప్నమునందు ఒక పెద్దపులి నీ మీదకు దుముకుచుండగా నీవు మెలకువ నొందుదువు. పెద్దపులి అసత్యమైనదైనను సత్యమైనదైన మెలకువ ఏట్లు ప్రభావితమైనది? అసత్యమైన దానిచే సత్యమైన దానిని సృష్టింపగలమా? అందువలన, గురువు పెద్దపులి లాంటివాడని నుడువుదురు. పెద్దపులి అచ్చట లేదు, కాని అది నీ మీదకు స్వప్నము పూర్తిగా నశించిపోవునట్లు దుముకును.

102. All actions and events are historical processes which look like isolated processes in time, and are not so isolated as they appear. It is said that events do not actually take place in space at all, in the same way as the birth of a child does not take place from the womb of the mother. The birth is motivated in the high heavens itself. It is well said by a poet that wars and marriages take place first in the heavens, and then they descend to the earth. Our union with a partner and our problem with an opponent originate in the heavens, and they descend and collide and combine in a hodgepodge manner, creating a mess of everything in our daily lives. (30/312p)

102. సమస్త కార్యాలు, సంఘటనలు చారిత్రక క్రియలు; అవి కాలప్రవాహంలో చెదురుమదురు క్రియలుగా కాన్పట్టును; కాని, అవి కనిపించునంత చెల్లచెదురుగా ఉండవు. ఒక శిశువు పుట్టుక తల్లి గర్భాశయము నుండి సంభవింపని రీతిగా సంఘటనలు నిజానికి ప్రదేశము లేదా ఆకాశమునందు జరుగవని చెప్పబడినది. పుట్టుక ఉన్నత స్వర్గలోకములోనే సంకల్పింపబడినది. ఒక కవి చక్కగా నుడివినట్లు యుద్ధాలు, పెళ్ళిళ్ళు మొదట స్వర్గములో జరుగుతాయని, ఆ పిమ్మట అవి భూలోకమునకు దిగునని తెలిపెను. భాగస్వామితో మన కలయిక, మఱియు మన ప్రత్యర్థితో సమస్య స్వర్గమునందే తొలుత ఉత్పన్నము కాగా, అది అవతరణమునొంది, అస్తవ్యస్తంగా ఢీకొనుచు, కలియుచు మన నిత్యజీవితంలో ఒక అలజడిని సృష్టించును.

103. The things in the world are not inanimate, dead things. They have intelligence. Even a stone will vibrate and react according to your wish. The outsideness of a thing is a kind of insult to that thing. Everything will run away; everything will desert you. Even this body will desert you one day, let alone your family, wealth, and so on. Even this body is a kind of object, because you can see it with the sense organs. Anything that can be seen with the sense organs is an object. The body is also an object. It cannot stand; it will be rejected by the Atman. (31/319p)

103. ప్రపంచములోని వస్తువులు నిర్జీవములు కావు. వాటికి తెలివి ఉంటుంది. ఒక రాయి సైతం నీవు కోరినట్లు స్పందించి, ప్రతిచర్యను చూపును. ఒక వస్తువు యొక్క బాహ్యాత ఆ వస్తువుకు ఒక రకమైన అవమానము. ప్రతిది దూరమై పోవును; ప్రతిది నిన్ను వదలిపోవును. నీ కుటుంబము, సంపద, మొదలగునవి మాత్రమే కాదు, నీ దేహము సైతం నిన్ను ఏదో ఒక రోజున విడిచిపోవును. ఈ దేహము సైతం ఒక రకమైన వస్తువు; ఎందుచేతననగా దానిని నీవు నీ జ్ఞానేంద్రియాలతో చూడగలవు. జ్ఞానేంద్రియాలతో చూడబడేది ఏదైనను ఒక వస్తువే. దేహము కూడ ఒక వస్తువు. అది నిలబడజాలదు; అది ఆత్మచే తిరస్కరించబడును.

104. You yourself are *mrityu*, so why are you afraid of it? If *mrityu* is outside, you are afraid of it. A transformation taking place inside your own self is *mrityu*. "Nothing is outside me; all things are myself only." This is called *akalpita vritti*, where the thought identifies itself with the object. The object becomes the thought, and the thought becomes the object. You and I are one. (31/326p)

104. నీకు నీవే మృత్యువువు; కావున ఎందులకు భయపడుచున్నావు? మృత్యువు బాహ్యముగా ఉంటే, నీవు భయపడుదువు. నీ స్వయం ఆత్మయందే జరిగే ఒక పరివర్తనయే మృత్యువు. "నాకు బాహ్యము నందేదియును లేదు; అన్నియును నేను మాత్రమే!" దీనిని అకల్పిత వృత్తి అని అందురు; దీనియందు ఆలోచన తాను దృశ్యవస్తువుతో గుర్తించుకొనును మఱియు ఆ ఆలోచన వస్తువుగా మారును. నీవు మరియు నేనును ఒక్కటే.

105. We have lost the physical guide. The only guide was Swami Sivanandaji Maharaj, so we feel as if we have physically lost our father. We cannot consider ourselves fit even to lift his shoes, so far away from him we are. We have lost him, but his grace will illumine us from within if we really want him. (32/339p)

105. మేము దేహముతో ఉన్న మార్గదర్శిని పోగొట్టుకొన్నాము. ఏకైక మార్గదర్శి స్వామి శివానందజీ మహారాజ్ వారు; కావున మేము మా తండ్రిని భౌతికంగా కోల్పోయాము. ఆయన పాదరక్షలు ఎత్తుటకైనను మేము తగినవారమని మేము అనుకోము; మేము ఆయనకు అంత దూరాన ఉన్నాము. మేము ఆయనను పోగొట్టుకొన్నాము, కాని ఆయనను మేము నిజంగా కోరితే వారి కరుణ లోపల నుండి మమ్ములను ప్రకాశింపజేయును.

106. Every quality is there in one thing; therefore, it looks like no quality. A block of stone has no statue in it, but every statue is there in it. An ink pot has no picture in it, but you can draw any picture with the ink. You need only a brush and paper. Now, is there any picture there? But you can create anything. A *nirguna* ink pot becomes a *saguna* picture. Everything is divine if you understand it properly. Everything is divine. (33/344p)

106. ఒక వస్తువులో ప్రతియొక్క గుణము ఉండును, కాని అది గుణరహితముగా కనిపించును. ఒక రాతి దిమ్మయందు ఏ విగ్రహమును లేదు, కాని ప్రతి విగ్రహము దానిలో ఉంటుంది. ఒక సిరాసీసా ఏ చిత్రాన్ని కలిగి యుండదు, కాని ఆ సిరాతో ఏ చిత్రాన్నైనా గీయవచ్చును. నీవు ఒక కుంచె మరియు కాగితమును మాత్రము కలిగియుండాలి. ఇప్పుడు, ఏదైనా బొమ్మ అక్కడ ఉన్నదా? కాని నీవు దేనినైనా సృజించగలవు. నిర్గుణమగు సిరాసీసా ఒక సగుణ చిత్రముగా రూపొందును. నీవు సరిగా అర్థం చేసుకొంటే ప్రతిది దివ్యము. ప్రతిది దివ్యమే!

107. Swami Sivanandaji Maharaj is not physically alive, but you can think him and you will contact him. Vasishtha is not visible, Shuka is not visible, Lord Krishna is not visible, Rama is not visible, but you can think them. They are still existing somewhere, and if you are en rapport with them, immediately they will come. Everything is existing. (34/348p)

107. స్వామి శివానందజీ మహారాజ్‌వారు భౌతికంగా జీవించిలేరు, కాని మీరు ఆయనను చింతించగలరు, మరియు మీరు ఆయనతో సంభాషించగలరు. వసిష్ఠులు, శుకబ్రహ్మ, కృష్ణపరమాత్మ, శ్రీరాముడు – వీరు కంటికి కనబడరు, కాని వారిని మీరు తలచగలరు. వారందఱూ ఇంకా ఎక్కడో ఉనికిని కలిగియున్నారు, మీరు వారితో సమభావనతో ఉంటే, తత్‌క్షణమునందే వారు వచ్చెదరు. ప్రతిది ఉనికిని కలిగియున్నది.

108. Generally, people say yoga means union. This is a very difficult thing to understand. You cannot unite yourself with anything. You cannot unite yourself with even a fountain pen. It is always outside you. So I have used another word for that. Instead of saying yoga is union, I thought it better to put it like this: *yoga is parallelism with a thing.* You become parallel with a thing, and do not look at the object. If you are parallel with everything in the world, that is the *Viratsvarupa*. There is no seen object there; it is seeing only, because when you are parallel with everybody, everybody is seeing, and there is no seen object. The parallel person is a friend; the possessed person is an object. (34/349p)

108. సాధారణంగా యోగము అంటే కలయిక అని జనులందురు. దానిని అర్థం చేసికొనుట చాల కష్టము. నిన్ను దేనితోను నీవు కలుపజాలవు. నిన్ను ఒక ఊటకలముతోనైనను నీవు కలుపజాలవు. అది సదా బాహ్యమునందుండును. కావున నేను దానికి వేరొక పదమును ఉపయోగించితిని. యోగమంటే కలయిక అని చెప్పేకంటే ఈ విధంగా తెలుపుట మెరుగనిపిస్తుంది: *ఒక వస్తువుతో సమాంతరముగా ఉండుట యోగము.* ఒక వస్తువుతో నీవు సమాంతరమైతే, నీవు ఆ వస్తువును చూడజాలవు. నీవు ప్రపంచములోని వస్తువులన్నింటితో సమాంతరంగా ఉంటే అదియే విరాట్స్వరూపము. అచ్చట చూడబడే దృశ్యము (వస్తువు) ఉండదు; అది చూచుట మాత్రమే; ఎందువలన అనగా నీవు ప్రతిదానితో సమాంతరంగా ఉంటే ప్రతీదీ చూచుటయే గాని, చూడబడే వస్తువుండదు. సమాంతర వ్యక్తి ఒక స్నేహితుడు; పొందిన వ్యక్తి ఒక వస్తువు.

109. If you start meditating continuously like this, whatever you want will come to you. Even a spoon of sugar for your tea will come. You will say that God is giving such a small thing, but there is no small thing for God. It will come. If you find one day there is no sugar for your tea, immediately somebody will bring some sugar and give it to you. You will not know why it has come. You must have some conviction in your mind. The mind is so powerful that whatever you want, you will get. I am not speaking like a pundit, I am speaking from my personal experience. (16/144p)

109. ఈ విధముగా నిర్విరామముగా ధ్యానము చేస్తే నీవు ఏది కోరితే అది నీ చెంతకు చేరును. టీ లోనికి ఒక చంచా చక్కెర సైతం నీ చెంతకు చేరును. దైవము అటువంటి చిన్నవస్తువును ఇచ్చునా అని నీవు అనవచ్చును, కాని దైవానికి చిన్నవస్తువనేది లేదు, అది లభించును. ఒకరోజున నీ టీ లో చక్కెర లేకపోతే, వెంటనే ఎవరో ఒకరు కొంచం చక్కెర తీసికొనివచ్చి నీకు అందించుదురు. ఏ విధంగా వచ్చినదో నీకు తెలియదు. నీ మనస్సునందు కొంత నమ్మకం కలిగి యుండాలి. మనస్సు ఎంత శక్తివంతమైనదంటే నీవు దేనిని కోరితే దానిని నీవు పొందుదువు. నేను ఒక పండితుని వలె పలుకుటలేదు, నేను నా వ్యక్తిగత అనుభవము ద్వారా చెప్పుచున్నాను.

110. What can be a greater service than prayer to the Almighty God? Be grateful. You have to show your gratitude to the Creator of the universe, and He will show you His willingness to serve you. It is difficult to get a thing in the world; it takes time. But to contact God it takes one second because eternity does not require time to come here. That is the blessing. (14/126 p)

110. సర్వశక్తిమంతుడగు దైవమును ప్రార్థించుట కంటె గొప్ప సేవ ఏమి ఉంటుంది? కృతజ్ఞతతో ఉండండి. విశ్వ సృష్టికర్త పట్ల నీవు కృతజ్ఞత చూపాలి; అతడు నిన్ను సేవించడానికి సుముఖతను చూపగలడు. ఈ ప్రపంచములో ఏదైనను ఒక వస్తువును పొందాలంటే కష్టము, దానికి సమయము పట్టును. కాని శాశ్వతత్వము ఇచ్చుటికి వచ్చుటకు సమయము పట్టదు. అదియే శుభదాయకమైన ఆశీస్సు.

111. Even now Gurudev Sri Swami Sivanandaji is very kind. Whenever we have some problem, Gurudev solves it in some mysterious manner. I myself had all kinds of management problems, sometimes unsolvable. I used to simply sit and wonder what to do, and I would pray, and some mysterious operation would take place and the problem would be solved. So all is well with you. Be happy. Om Namo Narayanaya. God bless you all. (15/130 p)

111. ఇప్పుడు కూడ గురుదేవ్ శ్రీ స్వామి శివానందజీవారు చాల దయతో ఉన్నారు. మాకు ఏమైన సమస్య ఎదురైతే గురుదేవులు విచిత్రమైన రీతిలో దానికి పరిష్కారము చూపుదురు. స్వయంగా నాకు అనేక నిర్వహణ సమస్యలు, కొన్ని తీర్చజాలనివి ఉంటుండేవి. నేను కూర్చొని ఏమి చేయాలా అని అనుకొనెడివాడను; ప్రార్థించేవాడను, ఏదో వింతైన కార్యము జరిగి ఆ సమస్య పరిష్కారమయ్యెడిది. కావున మీకు అంతయు బాగుగా ఉండును. సంతోషంగా ఉండండి. ఓం నమో నారాయణాయ.

దైవము మిమ్ములను ఆశీర్వదించును గాక!

హరి ఓం తత్ సత్

ఓం శాంతిః శాంతిః శాంతిః

## Story - 1

# "THIS IS WHAT GOD IS DOING"

There was a sadhu, a saintly person, walking on the road. The king of the country was passing that way. "Namaskar," said the king to the mahatma. "Please come, please come. I want to put a question."

"What is the question?" asked the mahatma.

"What is God doing just now?" This was the question of the king.

The king was seated on a throne, and the mahatma was sitting on the ground.

The mahatma said, it seems, "You are putting a question to me, and I am supposed to give the answer. That is to say, you are in the position of a disciple and I am in the position of a Guru. The disciple is sitting on the throne and the Guru is sitting on the ground. Is it proper?"

Immediately the king said, "Please come." He put the mahatma on the throne and he sat on the ground. The king sat on the ground and the mahatma sat on the throne.

"This is what God is doing," the mahatma said. "He who is low is raised up in one second, and he who is high comes down in one second. This is the answer to your question." (3/38p)

## కథ - 1

## "దైవము చేయుచున్నది ఇదియే !"

ఒక సత్పురుషుడయిన సాధువు రోడ్డు మీద నడచుచుండెను. ఆ దేశానికి రాజు ఆ మార్గము గుండా వెళ్ళుచుండెను. రాజు మహాత్మునికి నమస్కరించి, 'రండి, రండి, మిమ్ములనొక ప్రశ్న అడగాలి' అన్నాడు. 'ఏమిటా ప్రశ్న?' అడిగాడు మహాత్ముడు. "ఇప్పుడు దేవుడేమి చేయుచున్నాడు?" ఇదీ రాజు అడిగిన ప్రశ్న. రాజు సింహాసనం మీద కూర్చొనగా, మహాత్ముడు నేలమీద కూర్చొనినాడు. మహాత్ముడన్నాడు. "మీరు ప్రశ్న అడుగుతున్నారు, నేను సమాధానము చెప్పవలసియున్నది. అంటే, మీరు శిష్యుని స్థానమునందుండగా నేను గురువు స్థానమునందున్నాను. శిష్యుడు సింహాసనము మీద కూర్చొనియండగా, గురువు నేలమీద కూర్చొనియున్నాడు, ఇది భావ్యమా?

వెనువెంటనే రాజు "దయచేసి రండి" అంటూ, మహాత్ముని సింహాసనం మీద కూర్చొనబెట్టి, ఆయన నేలమీద కూర్చొనినాడు. ఇప్పుడు రాజు నేలమీద కూర్చొంటే, మహాత్ముడు సింహాసనం మీద కూర్చొనినాడు.

మహాత్ముడు "రాజా, చూశారా! ఇదియే దేవుడు చేయుచున్నది. తక్కువలో ఉన్నవాడు ఒక్క క్షణంలో పైకెత్తబడినాడు; పైనున్నవాడు ఒక్క క్షణంలో క్రిందకు వచ్చినాడు. ఇదియే! మీ ప్రశ్నకు సమాధానము" అని అన్నాడు.

## Story - 2

# "WHICH METHOD WILL I ADOPT?"

A cat and a jackal met together in the jungle, and the jackal asked the cat, "You are a small fry sitting here. If the hunter attacks, what will you do?" "I will jump to the top of the tree," said the cat.

"This is all you know? Hopeless! Only one *vidya*, jump to the top of the tree? I am acquainted with hundreds of tricks. Nobody can attack me," said the jackal.

As he was saying that, the hunter's dogs surrounded them from all sides. The cat jumped up the tree while the jackal was thinking, "Which method will I adopt?" He was thinking of this method, that method. By that time, the dogs attacked him. (9/85 p)

## కథ – 2

# "ఏ పద్ధతిని నేను అనుసరించాలి?"

ఒక పిల్లి, నక్క అడవిలో కలుసుకొనగా, నక్క పిల్లితో అన్నది, "నీవొక చిన్న జంతువువు; వేటగాడు వచ్చి నీ మీద పడితే ఏమిచేస్తావు?" దానికి పిల్లి "నేను చెట్టు పైకి దుముకుతాను" అన్నది.

"ఇంతేనా, నీవు చేయగలిగినది. చెట్టు పైకి ఎగిరే ఒక్క విద్యయేనా, నీకు తెలిసినది? నాకు వందల కొలది జిత్తులు తెలుసు. నన్నెవరు దాడి చేయలేరు," అన్నది నక్క.

నక్క అలా అంటుండగా, వేటగాని కుక్కలు వచ్చి వాటిని అన్నివైపులా చుట్టముట్టినవి. పిల్లి వెంటనే చెట్టు పైకి దుమికి వెళ్ళినది, కాని నక్క "ఇలాగ చేయనా, అలాగ చేయనా? అని ఆలోచించుచుండెను. అంతలో కుక్కలు నక్కమీద పడి దాడిచేసినవి.

## Story - 3

## "BRAHMACHARYA"

Ancient Brahmacharis were great, powerful people. If they uttered a word, it would immediately take effect. Brahmacharis were feared. One did not dare irritate them.

There is a story of a Brahmachari. Parikshit was a king. He went hunting, and on the way he felt thirsty and searched for a place where he could get water. He saw an ashram, and went there. He saw a sage sitting and meditating. He said, "I want water." But the sage was in deep meditation, and did not hear anything. The ego of the king started working. "Oh, great man, meditating." In anger, he lifted a dead snake lying nearby with the end of his bow, hung it on the neck of the sage, and went away.

The students, who were all under the tutorship of this Guru, came and saw a snake around their Guru's neck. They ran to the son of this sage and said, "Come here, and see what is happening to your father. A snake is on his neck."

The son wept and cried, “My dear boys, see my power today, the power of my words.” The son took water three times and said, “Whoever has done this misdeed, he will be bitten by a cobra within seven days.” What power he had!

Brahmacharya is the initial stage of the conservation of energy. In ancient days it was believed that a person would live for a hundred years, so the calculation was that for twenty-five years one must live like a Brahmachari with great energy arising out of self-control, study of holy scriptures, and service of the Guru. After that, he would enter married life and fulfil the duties of a householder. (12/107 p)

## కథ – 3
# "బ్రహ్మచర్యము"

పురాతనకాలంలో బ్రహ్మచారులు గొప్ప శక్తి సామర్ధ్యాలను కలిగియుండెడివారు. వారు ఒక పలుకు పలికితే అది వెనువెంటనే జరిగిపోయేది. బ్రహ్మచారులు అంటే భయం వేసేది. వారికి కోపం తెప్పించే సాహసం ఎవరున్నూ చేసేవారు కాదు.

ఒకానొక బ్రహ్మచారి కథ కలదు. రాజు పరీక్షిత్ అడవికి వేటకు వెళ్ళి, దారిలో బాగా దాహం గొని, నీరు ఎక్కడ లభించునాయని చుట్టూ చూశాడు. ఒక ఆశ్రమము కనిపించగా, అచ్చటికి వెళ్ళినాడు. అచ్చట ఒక ముని కూర్చొని ధ్యానము చేసికొనుచుండెను. "నాకు దాహం వేస్తున్నది, నీరు కావాలి" అని అడిగాడు. కాని, ముని దీర్ఘధ్యానములో మునిగి ఉండి, రాజు మాటలను వినకుండెను. రాజు యొక్క అహంభావము పనిచేయనారంభించెను, "ఒహో, గొప్పవాడు, ధ్యానం చేస్తున్నాడా?" అని కోపంలో ఉన్న ఆ రాజు తన విల్లుకొనతో ఒక చచ్చిపడి ఉన్న పామును ముని మెడలో వేసి వెడలిపోయెను.

గురువుగారి దగ్గర విద్యనభ్యసించుచున్న శిష్యులు వచ్చి చూడగా, తమ గురువుగారి మెడయందు చచ్చిన పాము వ్రేలాడుచుండుట గమనించిరి. వారు పరుగున వెళ్ళి, ఆ ఋషి కుమారునికి ఈ వార్త చెప్పిరి.

ఋషి కుమారుడు విలపించి, విద్యార్థులతో ఇలా అన్నాడు, “విద్యార్థులారా! ఈ రోజు నా వాక్కు శక్తి ఏమిటో మీరు చూచెదరు గాక!” అని, ముమ్మారు ఆపోశనం పట్టి, ఇలా శపించాడు,“ఎవ్వడైతే ఈ దుష్కార్యాన్ని చేసాడో అతడు వారం దినాలలో నాగుపాము కాటుకు బలికావాలి!” అతడెంత శక్తిమంతుడో కదా!

బ్రహ్మచర్యమనునది శక్తిసంచయమునకు ప్రారంభదశ. పురాతనకాలంలో ఒక వ్యక్తి వంద సంవత్సరాలు బ్రతుకుతాడని, పాతిక సంవత్సరాలు బ్రహ్మచారిగా ఆత్మనియంత్రణ, పవిత్రగ్రంథపఠనము, గురుసేవలతో జీవితం గడపాలి. అటుపిమ్మట, అతడు వివాహం చేసికొని, గృహస్థ ధర్మాలను నిర్వర్తించాలి.

## Story -4

# Vaishvanara Vidya.

There were some mighty people, established in meditation. They sat together one day and discussed among themselves what the Atman is, and they could not come to a conclusion. The king of that country, called Ashvapati, knew a *vidya* called the Vaishvanara Vidya. They were Brahmins and he was a Kshatriya, and usually Brahmins do not go to Kshatriyas for study. But here they were very humble, so they all went and sat outside the palace. Usually Brahmins go to kings for *dakshina*. They are invited for *yajna*, *pravachan*, so the king thought they had come for that and said, "Tomorrow I am performing a sacrifice. I will employ you."

"No, we have not come for that," they replied. "We have all the earthly things with us. We want to know what you know."

"It is not a proper practice," said the king, "for Brahmanas to come to Kshatriyas and ask such questions."

Then they said, "We do not consider ourselves as Brahmanas. We are disciples of a great soul like you."

"All right, let us see tomorrow," replied the king.

Usually Gurus do not give instruction abruptly. They put the disciples to so many tests, like Prajapati putting Indra to so many tests. But here, in this case, the king did not follow that method because he realised the greatness of these people, that they were fit for instruction. So he asked one of them, "On what are you meditating?" "I am meditating on the sun as the Atman," he replied.

"This is why you have got so much glory in your house, you have got plenty of food in your house, your family is shining like the radiant sun. But it is the eye of the Absolute. If you had not come to me, you would have gone blind due to this erroneous meditation," said Ashvapati.

Then he asked another person on what he was meditating, and the reply was, "I am meditating on space."

"That is why you are very famous in the world. Your renown is as vast as the whole of space itself. But space is the body of the Supreme Being. If you had not come to me, your body would have cracked by this time." Like that, he asked them one by one.

One said, "I am contemplating on the earth." Another said, "I am contemplating on water." Another said, "On air."

Ashvapati said, "All of you are making two mistakes, which is the crucial point. The Atman is not earth, it is not water, it is not sky, it is not fire, it is not the sun, it is not anything. One thing is, you are thinking the Atman on which you are meditating is outside you;it may be the sun or space, or whatever it is. How can the Atman, which is the Self, be outside you, and how can anyone meditate on one's own Self as something external? This is the first mistake you are making. The second mistake is, you are thinking that your Atman is in one place only because the sun is in one place. You cannot find the sun everywhere. So you have located the Atman in one place, while it is everywhere. And you have

made the mistake of thinking it is outside you. If the Atman is outside you, it is like yourself being outside yourself. What you are doing has no sense. The whole mistake is this. Your meditation is no good." (16/134p)

## కథ - 4

## "వైశ్వానర విద్య"

ధ్యానపరులైన కొంతమంది మహాత్ములు కలరు. వారు ఒకరోజున సమావేశమై, ఆత్మ అంటే ఏమిటి అనే విషయం చర్చించి, ఒక నిర్ధారణకు రాలేకపోయారు. అశ్వపతి అనే ఆ దేశపురాజుకు వైశ్వానర విద్య అనే ఒక విద్య తెలుసు. వచ్చిన మహాత్ములు బ్రాహ్మణులు కాగా రాజు క్షత్రియుడు. సాంప్రదాయం ప్రకారం బ్రాహ్మణులు క్షత్రియులచెంతకు విద్యనభ్యసించుటకు వెళ్ళరు. కాని ఇచ్చట వారు చాల నమ్రత కలవారు, కావున వారంతా వెళ్ళి రాజప్రాసాదము బయట కూర్చొనినారు. సాధారణంగా బ్రాహ్మణులు రాజు వద్దకు దక్షిణ కోసం వెళ్ళుదురు. వారిని యజ్ఞానికి, ప్రవచనానికి ఆహ్వానిస్తూ ఉంటారు; వారు అందులకు వచ్చారని భావించి రాజు, "రేపు నేను ఒక యజ్ఞము చేయుదలిచాను; మీరు దానిని నిర్వహించండి." అని అన్నారు.

"మేము దానికి రాలేదని, మాకు ప్రాపంచిక వస్తువులన్ని ఉన్నాయని, మీరు తెలుసున్నదానిని మేము కూడా తెలిసికొనాలని వచ్చాము"ని అన్నారు.

దానికి రాజు, "బ్రాహ్మణులు క్షత్రియులచెంతకు వచ్చి అట్టి ప్రశ్నలు వేయుట సరికాద"ని అంటాడు. అప్పుడు వారు,"మమ్ములను మేము బ్రాహ్మణులుగా తలపోయుట లేదు; మీలాంటి మహాత్మునికి శిష్యులము" అని అంటారు.

దానికి రాజు "అలాగైతే రేపు మనం కలిసెదము" అని బదులు చెప్పినాడు.

సాధారణంగా గురువులు వెనువెంటనే శిక్షణ నివ్వరు. ప్రజాపతి ఇంద్రుని పరీక్షలకు గురిచేసినట్లు శిష్యులను అనేక పరీక్షలు పెట్టుదురు. కాని, ఇచ్చట రాజు వచ్చిన వ్యక్తుల గొప్పదనాన్ని, వారు శిక్షణ నొందుటకు అర్హులని గ్రహించుట వలన సంప్రదాయపద్ధతిని అనుసరించలేదు.

కావున అతడు ఒకాయనను అడిగినాడు, "దేనిని గూర్చి మీరు ధ్యానించుచున్నారు" దానికి అతడు "సూర్యుని ఆత్మగా ధ్యానిస్తున్నాను" అని సమాధానమిచ్చెను.

"దీని కారణంగా మీ గృహము వైభవముతో, ఆహారము సంమృద్ధిగాను ఉండి, మీరు సూర్యునివలె ప్రకాశించు చున్నారు. కాని అది(సూర్యుడు) పరమాత్మకు నేత్రము. మీరు

నా చెంతకు రాకుండినచో, ఈ అపమార్గములో ధ్యానించుట వలన అంధులైపోయి ఉండెడివారు," అని అశ్వపతి అన్నాడు.

అశ్వపతి అదే విధముగా రెండవ వ్యక్తిని అడుగగా, తాను ఆకాశమును ధ్యానించుచున్నట్లు చెప్పెను.

"ఆ కారణముగా నీవు ప్రపంచములో చాల ప్రఖ్యాతుడవైనావు. నీ ఖ్యాతి ఆకాశమంత విశాలమైనది. కాని ఆకాశము పరమాత్మ దేహము. మీరు నా చెంతకు వచ్చియుండకపోతే, ఇప్పటికే మీ దేహము బ్రద్దలైయుండెడిది," అని అశ్వపతి అన్నాడు.

ఆ విధంగా అయన ఒక్కొక్కరిని అడిగాడు.

ఒకాయన "నేను పృథ్విని ధ్యానిస్తున్నాను" అని, ఇంకొకరు "నేను జలమును ధ్యానిస్తున్నాను" అని, అనగా, ఇంకొకరు "నేను వాయువును" అని అన్నారు.

"మీరంతా రెండు తప్పిదాలను చేయుచున్నారు; ఇది ముఖ్యమైన విషయము. ఆత్మ – పృథ్విగాని, నీరుగాని, ఆకాశముగాని, అగ్నిగాని, సూర్యుడుగాని ఏదీ కాదు. **మీరు ధ్యానిస్తున్న ఆత్మను మీకు బాహ్యమునందు భావిస్తున్నారు;** అది సూర్యుడుగాని, ఆకాశముగాని ఏదైనా కావచ్చు. ఆత్మవు నీవే కాగా అది బాహ్యమునందు ఎట్లుండును? తన స్వయం

ఆత్మను ఎవ్వరైన బాహ్యమునందున్నదానిగా ధ్యానింపగలరా? ఇది మీరు చేస్తున్న మొదటి తప్పిదము. రెండవ తప్పిదమే మంటే, సూర్యుడు ఒక్కచోటుననే ఉన్నట్లుగా మీ ఆత్మ ఒక్క చోటుననే ఉన్నదని అనుకొనుట. మీరు సూర్యుని ప్రతిచోటున కనుగొనజాలరు. కావున ఆత్మ అన్ని చోటులలో ఉండగా ఒకే స్థానమున గుర్తించుచున్నారు. నీవు అది బాహ్యమునందు న్నదని భావించుట పొరపాటు. ఆత్మ నీ కంటే బాహ్యమునందు న్నచో అది నీ వలెనే నీవు బాహ్యము నందున్నట్లే యుండియుండును. మీరు చేస్తున్న దానికి అర్థము లేదు. పొరపాటు అంతయు ఇదే. మీ ధ్యానము సరియైనది కాదు.

## Story -5

## Yama gave Nachiketas

What *vidya* was given to Nachiketas by Yama? Yama gave Nachiketas two things out of three. The first boon was the glory of the earth, the second boon was the glory of the high heavens, and the third boon was *what happens when the soul enters the Absolute.* Yama said, “Don’t ask this question. Take whatever you want—long life, as long as the world lasts. All the glories of heaven which even human beings cannot dream

of, I give you, but don't ask this question." This question should not be asked because nobody can bear the thought that you yourself are entering into it, and such a thing Yama did not want to tell the boy Nachiketas. He did not want to trouble his brain. Yama put him to the test. This thing that I told you is not explicitly explained in the Katha Upanishad. An explicit answer does not come there, only indications are there. The explicit answer comes in the Brihadaranyaka Upanishad when Yajnavalkya speaks *yatra hi dvaitam iva bhavati, tad itara itarapashGyati* (B.U. 2.4.14): Where there are two things, you can see something. Where you are alone there, what are you seeing? This is the answer to Nachiketas. (16/144p)

## కథ – 5

## యముడు –నచికేతుడు

నచికేతునకు యముడు తెలిపిన విద్య ఏమిటి?

యముడు నచికేతునకు మూడింటియందు రెండు వరాలను మాత్రమే ఇచ్చినాడు. మొదటి వరము వైభవోపేతమైన భూలోక జీవితము, రెండవది వైభవోపేతమైన

స్వర్గలోక జీవితము. ఇక, మూడవ వరము ఆత్మ పరమాత్మను చేరిన తరువాత ఏమగును? యముడంటాడు,“ఈ ప్రశ్నను అడుగవద్దు. నీకు ఏది కావాలంటే దానిని తీసికొనుము– ప్రపంచమున్నంత దీర్ఘజీవితము. మానవుని స్వప్నానికైనా అందని స్వర్గలోకమునందలి సర్వసుఖములు ఇచ్చెదను, తీసికొనుము; కాని ఈ ప్రశ్న అడగవద్దు. ఎందువలననగా నీవు నీవుగా దానిలోనికి (పరమాత్మలోనికి) ప్రవేశించే ఆలోచనను ఎవ్వరును భరించజాలరు;

అటువంటి విషయాన్ని బాలుడైన నచికేతునకు యముడు చెప్పదలచుకొనలేదు. అతని మెదడుకు అంతటి కష్టాన్ని ఇవ్వదలచుకొనలేదు. యముడు అతనికి పరీక్ష పెట్టినాడు. ఈ విషయము కఠోపనిషత్తు నందు వివరంగా చెప్పలేదు. వివరణాత్మకమైన జవాబు అచ్చట లేదు; కేవలము సూచనలే కలవు. వివరణాత్మకమైన జవాబు బృహదారణ్యకోపనిషత్తు నందు యాజ్ఞావల్క్యుని ద్వారా ఇవ్వబడినది: (బృ.ఉ. 2.4.14) రెండు వస్తువులు ఉన్నప్పుడు నీవు దేనినైనను చూడవచ్చును. నీవు ఒంటరిగా ఒక్కడివే ఉంటే, నీవు చూస్తున్నదేమి? ఇదియే! నచికేతునికి సమాధానము.

## Story - 6

## CREATION OF THE WORLD

There was a king in Madurai, and near the city of Madurai there is a river. Once there was a flood, such a ravaging flood that it threatened to destroy the palace of the king. In those days the kings were tyrants. If they uttered one word, everybody had to obey. They were the judges and they were the police. They were themselves everything. Because of the ravaging water, the king ordered that every house in his kingdom should depute one person to build a bund in order to prevent flooding. People had to come because of fear of the king. Hundreds and hundreds of people came to build the bund. The king passed an edict that not even one house should shirk from following this order or they would be punished.

In one house there was an old lady living alone, who had nothing. She was very poor.

She could not follow this edict because she had no one to send.

A boy came running. "Is there any job for me?" he asked.

"Well, a job is there. You see, the king ordered that we have to do this work. But I have nothing to give you for payment," replied the lady.

"Give me whatever you have got," said theboy.

"I have only dosa," she said.

"Give. That is sufficient for me. I will work. What is the work?" asked the boy.

"You go and build the dam there, participate," she said.

"I will do it," he said. And he went and put some mud on the bund, and then ran back. "Give me dosa," again he said.

"Why you have come? The king will be angry," said the old lady.

"No, no. I will do the work," the boy replied.

"You go!" she said.

Again he went and took a little piece of stone, not a big stone like the others, and threw it at the bund, and came back.

"Give another dosa," he said.

The king was so angry. "Who is this stupid boy? From whose house is he coming?" The king took a whip and struck the boy on the back. The

king felt that pain on his back so intensely that he thought he was beating himself, and all the hundreds of people felt the pain as if somebody had thrown a stone on their backs. They shook. What was this lash? The king struck the boy, and the pain was felt by everyone simultaneously.

Then what the boy did was, he took a little mud and threw it, and the whole bund was built, a strong bund. Hundreds of people, thousands of people could not do anything, but this one boy did it because he was Lord Siva. He came to teach a lesson to the arrogant king. What thousands of engineers cannot do, God can do. In one instant He created the whole world. (24/235p)

## కథ – 6
## "ప్రపంచ సృష్టి"

మధురలో ఒక రాజు కలడు; మధురకు దగ్గరగా ఒక నది కలదు. ఒకసారి నదికి ఉధృతంగా వరద వచ్చినది; అది రాజప్రాసాదానికే ముప్పు వాటిల్లజేయునంతగా ఉన్నది. ఆ రోజులలో రాజులు నిరంకుశులు. అతడు ఒక మాట అన్నాడంటే అందరూ దానికి తల వంచవలసినదే! వారే

న్యాయాధీశులు, వారే పరిరక్షకులు. అంతయు వారే. వరద ఉధృతిని అరికట్టి అడ్డుకట్ట వేయడానికి రాజ్యంలో ప్రతి గృహమునండి ఒక వ్యక్తి చొప్పున పనిలో పాలుపంచుకొనాలని ఆజ్ఞ. రాజు పట్ల భయము వలన ప్రజలు పనిలో పాల్గొనవలసి వచ్చినది. వందలకొలది జనులు అడ్డుకట్ట నిర్మాణంలో పాల్గొన్నారు. ఎవ్వరైనా ఈ ఆజ్ఞను పాటించకపోతే వారికి శిక్ష పడుతుంది.

ఒక గృహములో ఒక ముదుసలి స్త్రీమూర్తి ఒంటరిగా నివసిస్తున్నది. ఆమె చాల పేదరాలు. పనిలో పాల్గొనుటకు ఎవ్వరును లేనందున ఆమె రాజాజ్ఞను పాలించకుండెను.

ఒక బాలుడు పరుగెత్తుకుంటు వచ్చి, నా కేమైన పని చెప్పుదురా? అని అడిగెను. "రాజుగారు ఫలానా పని చేయాలని ఆదేశించారు, కాని నీకు ఇవ్వడానికి నా దగ్గర డబ్బు లేదు" అన్నదా ముసలావిడ. "నీకు ఉన్నదానినే ఇద్దువులే" అన్నాడు బాలుడు. "నా వద్ద ఒక దోశ ఉన్నది" అన్నదా ముదుసలి. "అయితే, ఇమ్ము. అది నాకు సరిపడును. నేను పనిచేయుదును. పని ఏమిటి?" అడిగాడు బాలుడు. "ఆనకట్ట నిర్మాణపు పనిలో పాల్గొనుము" అని అన్నదామె. "అలాగే చేస్తాను" అన్నాడు. కొద్ది మట్టిని ఆనకట్ట వద్ద వేసి,

పరుగున వెనుకకు వచ్చి, “నాకు దోశ ఇమ్ము” మళ్ళీ అడిగాడు బాలుడు. ‘‘ఎందుకు వచ్చావు, రాజుగారికి కోపం వస్తుంది”అన్నదామె. “లేదు, లేదు, నేను పనిచేస్తాను” బాలుని సమాధానము.

మరల ఆనకట్ట దగ్గరకు వెళ్ళి ఒక చిన్న రాయి విసిరి, తిరిగివచ్చి, మరల దోశను అడిగెను.

రాజుకు కోపం వచ్చినది. “ఈ మూర్ఖబాలుడెవరు? ఎవరి ఇంటివాడు?” అని రాజు అడిగాడు. ఒక కొరడా తీసికొని బాలుని నడుము మీద వాయించాడు. ఆ బాధ రాజుకు, అచ్చటి పనివారందఱికి కలిగింది. వాళ్ళకు ఆశ్చర్యము; రాజు బాలుని కొడితే అప్పుడే అందరూ బాధను పొందటమా?

అప్పుడా బాలుడు కొంచం మట్టిని తీసికొని విసరగా ఆనకట్ట బలంగా కట్టబడింది. వేలకొలది జనులు చేయలేని పనిని బాలుడొక్కడు చేసినాడు, కారణం ఆ బాలుడే! శివుడు. అహంకారియైన రాజుకు గుణపాఠం నేర్పుటకు పరమాత్మ వచ్చాడు. వేలకొలది ఇంజనీర్లు చేయలేనిదానిని భగవంతుడు చేయగలడు. ఒక్క క్షణంలో ఈ మొత్తం ప్రపంచాన్ని సృష్టించాడు.

## STORY -7

## WHEN WE ARE GOING TO BE LIBERATED.

There were two people, a farmer and a gardener. They saw Narada, the sage, passing that way.

They asked him, “Maharaj, where are you going?”

“I am going to Vaikuntha to see Vishnu, Narayana.”

“I see. Then you please ask him when we are going to be liberated.” “I will ask him,” Narada said.

When Narada returned, they both asked him, “What is the answer?”

Narada replied to the farmer, “You will take ten more births.”

The farmer cursed himself. “So much *japa* I am doing, so much Narayana *japa*. After all, this is the result of it?”

The gardener asked, “What is the answer for me?”

“You will take as many births as leaves on this tree in order to attain liberation,” replied Narada.

"Oh, so I am fit!" exclaimed the gardener. He immediately attained liberation because his conviction that he is fit broke all bondage, whereas that other man was crying, "Oh, so much *japa*, and it has no effect!" (29/292p)

**కథ – 7**

## మాకు ముక్తి ఎప్పుడు లభిస్తుంది.

ఒక రైతు, ఒక తోటమాలి కలరు. ఆ దారిన పోతున్న నారదుణ్ణి చూచి, అడిగారు, ''స్వామీ, ఎక్కడికి పోవుచున్నారు?"

"విష్ణు భగవాన్‌ను చూడటానికి వైకుంఠం వెళుతున్నాను." "అలాగా స్వామి, అయితే మా ఇద్దరికి ముక్తి ఎప్పుడు లభిస్తుందో అడిగిరండి". అలాగే అన్నాడు నారదుడు.

నారదుడు తిరిగి వచ్చేటప్పుడు వారిరువురు "మా సంగతేమిటి?" అని అడిగారు.

రైతుతో "ఇంకా పది జన్మలు పడుతుందట." అది విని రైతు "ఇంతకాలం నుండి ఎంతో నారాయణ జపాన్ని చేశాను, ఇదా! ఫలితం" అని తనలో తాను ఆక్రోసపడ్డాడు.

తోటమాలి "నారాయణుడు నాకేమి సమాధానమిచ్చారు" అని అడిగాడు. "ఈ చెట్టుకు ఎన్ని ఆకులున్నాయో అన్ని జన్మలలో నీకు మోక్షం వస్తుందట" అన్నాడు, నారదుడు.

"ఓహో, మంచిది, అయితే మోక్షానికి నేను తగినవాడనే అన్నమాట" అని సంతోషించాడు. తోటమాలికి తత్క్షణమే మోక్షం లభించింది, ఎందుచేతననగా బంధవిముక్తుడగుటకు తానును అర్హుడనెడి నమ్మకం మోక్షాన్ని ప్రసాదించింది. కాని, రైతు "నేను చేసిన ఇంత జపానికి ఫలితం లేదన్నమాట" అనే అపనమ్మకం అతనిని మోక్షానికి అర్హుడ్ని చేయలేక పోయింది.

## STORY - 8

## Upakosala and his teacher

It is told in the Chhandogya Upanishad that there was a disciple called Upakosala. His teacher did not pay much attention to him; he went away on a journey. But Upakosala was such a great *tapasvin* that the gods took pity on him. The divinities came and taught him the secret of the universe. His face started shining. When he came back home, the Guru had returned from his journey.

"How is it, Upakosala, that your face is shining today? Who taught you?" asked the Guru.
"Someone who is not a human being," replied Upakosala.

Gods took the shape of a bird, a bull, etc., and taught him the whole truth of the universe. The gods will help you even now. The Yoga Vasishtha says that all the quarters of heaven are ready to serve you. All the quarters of space will bend before you. All the gods superintending over the quarters of the whole creation will bend before you. Meditate that you are the All. (31/327p)

## కథ - 8

## ఉపకోశలుడు - అతని గురువు

ఛాందోగ్యోపనిషత్తునందు ఉపకోశలుడనే శిష్యుని గురించి చెప్పబడినది. గురువు శిష్యుని పట్ల ఎక్కువ శ్రద్ధ చూపేవాడు కాదు; అతడు దేశాటనకు వెళ్ళిపోయాడు. ఉపకోశలుడు గొప్ప తపస్వి; దేవతలు అతనిపట్ల జాలి చూపిరి. దేవతలు దిగివచ్చి, అతనికి విశ్వరహస్యాలను బోధించారు. అతని ముఖం కాంతివంతం కాసాగినది. గురువు తన ప్రయాణము నుండి వెనుకకు వచ్చినాడు.

గురువు ఉపకోశలుని అడిగాడు, "ఉపకోశలా, నీ ముఖం ఈ రోజు కాంతితో వెలుగుతున్నది ఏమిటి? నీకు ఎవరు బోధించారు?"

"మానవుడు కానివాడెవరో నాకు బోధించారు," అని ఉపకోశలుడన్నాడు.

దేవతలు ఒక పక్షి, ఒక ఎద్దు మొదలగు రూపాలలో వచ్చి, విశ్వము యొక్క సత్యాలను బోధించిరి. దిక్కులన్నియు నీకు సహాయపడుటకు సిద్ధముగా ఉన్నాయని యోగవాసిష్ఠము తెలుపును. ఆకాశము యొక్క అన్ని దిక్కులు నీకు తలవంచును. యావత్ సృష్టియందలి దిక్పాలకులు నీ ముందు తలవంచుదురు. నీవే సమస్తమని ధ్యానించుము.

## STORY - 9

## TWO FARMERS AND MAGISTRATE

There were two farmers quarrelling over the water supply in their fields, and one farmer said, "The water should flow through my field."

The other farmer said, "The water should flow through my field."

So they put a petition to the magistrate to decide this matter. The magistrate knew that they were both illiterate fellows who did not

understand anything. Simply quarrelling was the only nature they had. The magistrate said, "Now listen to me. I will say one thing. You have come to me for advice. You must agree to whatever I say, okay?"

One of them said, "I agree to everything that you say, Maharaj, but the water should flow through my field."

Then the magistrate said, "Then what is the use of coming to me? You have passed judgment yourself."

This is how the *ahamkara* speaks. "All right, I've heard all your lectures and everything, but I am what I am. I will not change my ideas. I want this. I don't like that. Whatever you say is all right, but I will stick to my own guns." (8/79p)

## కథ – 9

## ఇద్దరు రైతులు – మెజిస్ట్రేట్

తమ తమ పొలాల గుండానే ముందు నీరు ప్రవహించాలని అంటూ తమ పొలాలగుండా నీరు వెళ్ళే విషయమై పోట్లాడుకొనుచున్నారు ఇద్దరు రైతులు. ఈ

విషయమై వారు మెజిస్ట్రేట్‌కు అర్జీ పెట్టుకున్నారు. రైతులిద్దఱు నిరక్షరాస్యులని, వారికి ఏదియు అర్థంకాదని తెలియును. కేవలం దెబ్బలాడుకోవడం మాత్రమే వారికి తెలుసు. "నా మాట వినండి. నేను ఒకటి చెప్పుదును. మీరు నా వద్దకు సలహాకు వచ్చారు. నేను ఏది చెప్పితే దానిని వినాలి, ఔనా!" అన్నాడు, మెజిస్ట్రేట్."

"అయ్యా, మీరు చెప్పినదానితో నేను అంగీకరిస్తున్నాను, కాని నీరు ముందు నా పొలం గుండా వెళ్ళాలి" అన్నాడు, ఒక రైతు.

"అలాగైతే నా వద్దకు వచ్చి ప్రయోజనమేమి? మీకు మీరే తీర్పునిచ్చుకొనుచున్నారు" అన్నాడు, మెజిస్ట్రేట్.

అహంకారము ఈ విధంగా మాట్లాడిస్తుంది, "సరేనండి, మీ ఉపన్యాసములు అన్నీ విన్నాము, కాని మేము మేముగానే ఉంటాము. మా భావాలను మేము మార్చుకొన దలచు కొనలేదు. మాకు కావలసినది ఇదే, కాని అది కాదు. మీరు చెప్పినదంతయు బాగుగానే యున్నది, కాని మా పద్ధతిని మేము మార్చుకోము."

**ఓం తత్ సత్**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

ॐ

# The Universal Prayer

O Adorable Lord of mercy and love!
Salutations and Prostrations unto Thee.
Thou art Omnipresent, Omnipotent and Omniscient.
Thou art Satchidananda
(Existence-Consciousness-Bliss Absolute).
Thou art the Indweller of all beings.

Grant us an understanding heart,
Equal vision, balanced mind,
Faith, devotion and wisdom.
Grant us inner spiritual strength
To resist temptations and to control the mind.
Free us from egoism, lust, greed, hatred,
anger and jealousy.
Fill our hearts with divine virtues.

Let us behold Thee in all these names and forms.
Let us serve Thee in all these names and forms.
Let us ever remember Thee.
Let us ever sing Thy glories.
Let Thy Name be ever on our lips.
Let us abide in Thee for ever and ever.

**--Swami Sivananda**

# ABOUT SWAMI KRISHNANANDAJI

Worshipful Sri Swami Krishnanandaji Maharaj took birth on the 25th of April, 1922 in Puttur, Karnataka, as the eldest son of a highly religious and orthodox Brahmin family well-versed in Sanskrit, and was named Subbaraya. Reading from the Srimad Bhagavata that Lord Narayana lives in sacred Badrinath Dham, the young boy believed it literally and entertained a secret pious wish to go to the Himalayas, where Badrinath is located and see the Lord there.

Swamiji arrived in Rishikesh in the summer of 1944. When he met Swami Sivananda and fell prostrate before him, the saint said: "Stay here till death. I will make kings and ministers fall at your feet." Swami Sivananda initiated young Subbaraya into the holy order of Sannayasa on the sacred day of Makara Sankranti, the 14th January, 1946, and he was named Swami Krishnananda.

In 1957 Swamiji became the Secretary especially concerned with the management of finance, which continued until 1961 when Sri Gurudev nominated him as General Secretary of the Divine Life Society, which position he held until 2001.

Swami Krishnananda was a master of practically every system of Indian thought and Western philosophy. "Many Sankaras are rolled into one Krishnananda," said Sri Gurudev. Swami Krishnananda, the embodiment of Bhagavan Sri Krishna, lived in the state of God-consciousness and guided countless seekers along the path of Self-realisation. Swamiji attained Mahasamadhi on the 23rd of November, 2001.